


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, గురువారం 03-02-2022 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 115 పేజీలు : 08 వెల : 1 రూపాయి

# ఆలస్యానికి తావు ఉండకూడదు

రబీలో పంట ఉత్పత్తుల సేకరణపై సీఎం జగన్ దిశా నిర్దేశం

జులై 1 నాటికి వారికి కొత్త జీతాలు అందాలి

సుస్థిర ప్రగతి లక్ష్యాలపై కలెక్టర్ల దృష్టి పెట్టాలి

గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉన్న ఖాళీలను వినియోగించుకోవాలి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా కలెక్టర్లతో స్పందన వీడియో కాన్ఫరెన్స్



అమరావతి (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా కలెక్టర్లతో స్పందన వీడియో కాన్ఫరెన్స్ చేపట్టారు. కోవిడ్ నివారణ చర్యలు, ఇళ్ల పట్టాలు, జగనన్న కాలనీలు, సంపూర్ణ గృహహక్కులు, ఉపాధిహామీ, సుస్థిరాభివృద్ధిపై సీఎం జగన్ సమీక్ష చేపట్టారు. రబీలో పంట ఉత్పత్తుల సేకరణపై సీఎం జగన్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ పీఆర్సీ అమలు సహా, ఉద్యోగులకోసం కొన్ని ప్రకటనలు చేశాం

కోవిడ్ కారణంగా మరణించిన ఫ్రంట్‌లైన్ ఉద్యోగుల కుటుంబాల్లోని వారికి ఉద్యోగాలు ఇవ్వడంపై ఇప్పటికే ఆదేశాలు ఇచ్చాం. కారుణ్య నియామకాలు చేయమని చెప్పాం. యుద్ధ ప్రాతిపదికన వారికి కారుణ్య నియామకాలు ఇవ్వాలి. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉన్న ఖాళీలను వినియోగించుకోవాలి, ఇతర విభాగాల్లో ఉద్యోగాలంటే ఆలస్యం జరిగే అవకాశాలు ఉంటాయి కాబట్టి, అలాంటి సమస్యలు లేకుండా యుద్ధ ప్రాతిపదికన గ్రామ, వార్డు సచివాలయాల్లో ఇవ్వాలి జూన్ 30లోగా కారుణ్య నియామకాలు చేయాలి. అన్ని విభాగాలూ దీనిపై దృష్టిపెట్టాలి ముందుగా గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉన్న పోస్టులను ప్రాధాన్యతగా తీసుకుని కారుణ్య నియామకాలు చేయాలి, ఇందులో ఆలస్యానికి తావు ఉండకూడదు. జగనన్న స్మార్ట్‌టౌన్ షిప్స్‌లో 10శాతం స్థలాలను, 20 శాతం రిబేటుపై కేటాయించాం. ఎంఐజీ లే అవుట్స్‌లో వీరికి స్థలాలు ఇవ్వాలి. వారికి స్థలాలు కేటాయించేందుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించాలి. స్థలాలు కోరుతున్న ఉద్యోగుల పేర్లను రిజిస్ట్రేషన్ చేయాలి. దీనివల్ల డిమాండ్ తెలుస్తుంది. మార్చి 5లోగా స్థలాలు కోరుతున్న ఉద్యోగుల పేర్లను రిజిస్ట్రేషన్‌చేయాలి. ఉద్యోగులే కాకుండా.. స్థలాలు కోరుతున్నవారి పేర్లను కూడా వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలి

డిమాండ్‌ను బట్టి.. వెంటనే తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది స్థల సేకరణకు వీలు ఉంటుంది. సేకరించిన స్థలంలో 5శాతం స్థలాలను పెన్షనర్లకు రిజర్వ్ చేయాలి. అసెంబ్లీ నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకోవాలి. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ప్రొబేషన్ డిక్లేర్‌చేయాలి. జూన్

## టీటీడీ ఎఫ్‌సీఆర్‌ఏ రిజిస్ట్రేషన్ పునరుద్ధరించాలి

- రిజిస్ట్రేషన్ పునరుద్ధరణకు కేంద్ర హెూం శాఖ తిరస్కరించడం విచారకరం
- రాజ్యసభలో కేంద్రానికి ఎంపీ విజయసాయి రెడ్డి విజ్ఞప్తి




న్యూఢిల్లీ (విజయభాను న్యూస్) : తిరుమల తిరుపతి దేవస్థానాల(టీటీడీ)కు సంబంధించిన ఎఫ్‌సీఆర్‌ఏ (విదేశీ విరాళాల నియంత్రణ చట్టం) రిజిస్ట్రేషన్‌ను తక్షణమే పునరుద్ధరించాలని వైఎస్సార్సీపీ ఎంపీ (రాజ్యసభ) వి.విజయసాయి రెడ్డి బుధవారం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాజ్యసభ జీరో అవర్‌లో ఆయన ఈ అంశాన్ని లేవనెత్తుతూ ప్రపంచవ్యాప్తంగా హిందువులు అత్యంత భక్తిగా ఆరాధించే దైవం తిరుమలలో కొలువైన శ్రీ వేంకటేశ్వర స్వామి. ఈ ఆలయాన్ని పాలించే తిరుమల తిరుపతి దేవస్థానాలు (టీటీడీ) చేపట్టే వివిధ సామాజిక, విద్యా, ధార్మిక, సాంస్కృతిక కార్యకలాపాలు కూడా అంతే ప్రసిద్ధి చెందాయని అన్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేయ వలసి వస్తుంది. తిరుమల శ్రీవారి ఆలయాన్ని సందర్శించే భక్తులతోపాటు విదేశాలలోని భక్తులు ఇచ్చే విరాళాల సాయంతో టీటీడీ ఈ కార్యక్రమాలను చేపడుతోందని విజయసాయి రెడ్డి వివరించారు. విదేశీ భక్తులు ఇచ్చే విరాళాలను స్వీకరించడానికి టీటీడీ ఎఫ్‌సీఆర్‌ఏ కింద గతంలోనే రిజిస్ట్రేషన్ పొందింది. ఇటీవల కాలంలో సాంకేతిక కారణాలను సాకుగా చూపుతూ కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ టీటీడీ ఎఫ్‌సీఆర్‌ఏ రిజిస్ట్రేషన్‌ను పునరుద్ధరించడానికి నిరాకరించిందని ఆయన చెప్పారు. రిజిస్ట్రేషన్ పునరు ద్ధరణ కోసం టీటీడీ చట్టపరమైన అన్ని నిబంధ నలను పాటించి నప్పటికీ రిజిస్ట్రేషన్ పునరుద్ధర ణకు హెూం

తరువాయి 2లో..



## సమ్మెకు దిగి ఉద్యోగులు ఏం సాధిస్తారు ?

ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి



తాడేపల్లి : సమస్యల పరిష్కారానికి నేరుగా చర్చలు జరుపుదామని ఉద్యోగ సంఘాలకు ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు. బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, సమస్యలుంటే పాయింట్ల వారీగా చెప్పాలని.. మీరు చెప్పే వాటిని పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

"సమ్మె అవసరం లేకుండా సమస్య పరిష్కారం చేద్దామని చెప్పాం. ఉద్యోగ సంఘాలు మూడు డిమాండ్లపైనే పట్టుబడు తున్నాయి.

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నాం. సమస్యలను జఠిలం చేసు కోవద్దని చెప్పాం. కరోనా నేపథ్యంలో ఆందోళన వద్దని" సజ్జల విజ్ఞప్తి చేశారు.

బల ప్రదర్శన చేద్దామని చూడ్డం సరికాదన్నారు. కొత్త పీఆర్సీతో ఎవ్వరి జీతాలు తగ్గలేదని.. ఉద్యమాలతో ఉద్యోగులకు నష్టం చేయవద్దని సజ్జల కోరారు. సమ్మెకు దిగి ఉద్యోగులు ఏం సాధిస్తారు? ఉద్యోగుల కార్యాచరణను పక్కన పెట్టాలని చెప్పాం. సమ్మెకు వెళ్లకముందే రోడ్డు ఎక్కడం సరికాదని" సజ్జల రామకృష్ణారెడ్డి హితవు పలికారు.

## సమ్మెకు ముందే ఉద్యోగుల సహాయ నిరాకరణ సరికాదు..

ఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్ గౌతమ్‌రెడ్డి



విజయవాడ: చర్చలతో ఉద్యోగులు సమస్యలు పరిష్కరించుకోవాలని ఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్ గౌతమ్‌రెడ్డి హితవు పలికారు.

బుధవారం ఆయన మీడియా సమా వేశంలో మాట్లాడుతూ, సమ్మెకు ముందే ఉద్యోగుల సహాయ నిరాకరణ సరికాదన్నారు. కొత్త పీఆర్సీతో ఏ ఒక్క ఉద్యోగికి కూడా జీతం తగ్గలేదన్నారు. పే స్లిప్‌లో ఉద్యోగుల జీతం వివరాలు స్పష్టంగా ఉన్నాయని.. కొంతమంది కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని గౌతమ్‌రెడ్డి అన్నారు.

## ఏపీ రాజధాని అంశంపై హైకోర్టులో విచారణ



అమరావతి: ఏపీ రాజధాని వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. సీజే జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్ర నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరఫున ఏజీ శ్రీరామ్ వాదనలు వినిపించారు. మూడు రాజధానుల చట్టాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకొందని కోర్టుకు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన చర్యలతో ఈ పిటిషన్లకు విచారణ అర్హత లేదని వాదించారు. ప్రభుత్వం కొత్త చట్టం చేయకుండా ఆపే హక్కు కోర్టుకు లేదన్న ఏజీ.. ప్రభుత్వ విధాన నిర్ణయాల్లో కోర్టుల జోక్యం చేసుకోలేవన్నారు. వాదనల అనంతరం ఈ కేసు విచారణను ఈ నెల 4కు వాయిదావేశారు.




## జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకం తదితర అంశాలపై సమీక్ష



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, జాయింట్ కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి కోవిడ్ - 19, హౌసింగ్, జగనన్న హౌసింగ్ ప్రోగ్రాం, జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం, ఇళ్ళ స్థలాల మంజూరు, స్పందన గ్రీవెన్స్, ప్రొక్యూర్మెంట్ అగ్రికల్చర్ (రబీ), ఉపాధి హామీ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (SDG), జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం తదితర అంశాలపై సమీక్షించారు. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి డా. ఎ . మల్లిఖార్జున, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు, జి వి యంసి కమిషనరు ఎస్.పి.(రూరల్), పులువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## మద్యం విధానం వల్లే ఇలాంటి ఘటనలు



అమరావతి: తూర్పుగోదావరి జిల్లాలో జీలుగుకల్లు తాగి ఐదుగురు చనిపోవడం బాధాకరమని తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటనపై ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. మృతుల కుటుంబాలకు రూ.25లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మద్యం విధానం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. మద్యాన్ని ప్రధాన ఆదాయ వనరుగా చూడటంవల్లే ఈ దుస్థితి దాపురించిందంటూ ధ్వజమెత్తారు.

తూర్పుగోదావరి జిల్లాలో జీలుగు కల్లు తాగిన ఘటనలో మృతుల సంఖ్య ఐదుకి చేరింది. కాకినాడ జీజీహెచ్‌లో పొందుతూ తాజాగా మరో యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. రాజవొమ్మంగి మండలం లోదొడ్డిలో గిరిజనులు జీలుగుకల్లు అస్వస్థతకు గురై ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. కల్లులో విషం కలిపారంటూ బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

# ఉపాధి కూలీలకు ఉసురు తీసిన కేంద్ర బడ్జెట్



మాడుగుల (విజయభాను న్యూస్) : కేంద్ర ప్రభుత్వం ఉపాధి హమి ఉసురు తీస్తుందని సిపిఎం మండల కార్యదర్శి ఇ. నరసింహమూర్తి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కార్లి భవాని పేర్కొన్నారు. బుధవారం వి.మాడుగుల మండలం వమ్మలి పంచాయతీ లో కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేసి నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడారు 2022 -2023 గాను ఉపాది హమికి పధకానికి నిదులు పెంచకపోగ 25 శాతంఅంటే 25 వేలు కోట్లు కోతపెట్టిందన్నారు 2020-2021గాను లక్ష పదకోండు వేలు కోట్లు కేటాయింపు చేయగా 2021-2022 గాను 90వేలు కోట్లు ఖర్చు చేస్తే ఈసంవత్సరం 73 వేలు కోట్లుకు కుదించిందని తెలిపారు ఇప్పటికే దేశవ్యాప్తంగా 20 కోట్లు భకాలు ఉన్నాయని వాటిని చేల్లించిస్తే 53 వేలుకోట్లు మాత్రమే మీగులుతుందన్నారు దిన్ని బట్టి చూస్తే కేంద్ర ప్రభుత్వం ఉపాది చట్టానికి తూట్లు పోడుందని తెలిపారు గతరెండు సంవత్సరాల నుండి కరోనా కారణంగా కోట్లాదిమంది కూలీలు వలసలు వెళ్ళ లేక గ్రామాల్లోనే ఉంటు ఉపాధి హామీ పనులపైనే అదారపడ్డారని నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి కూలీలు ఉసురు తీస్తుందని అన్నారు. వెంటనే పునపరిశీలన చేయవలసి ఉందన్నారు. ఈ కార్మిక వ్యతిరేక, ప్రజావ్యతిరేక ప్రతిపాదనలని అన్నారు

వీటిని వెంటాడమంది ఉపసంహరించాలని డిమాండ్ చేసారు. ఉద్యోగ స్తులకు కనీసం ఇన్‌కమ్ టాక్స్ రాయితీల ఊసేలేదని నిరుద్యోగులకు ఎటువంటి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను ప్రస్తావించలేదని ఈకాలంలో 5 లక్షల పరిశ్రమలు మూత పడటానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చేప్పాలని కోరారుజ

ఇటీవలె కేంద్ర ప్రభుత్వం ఇఎస్ఐ, పిఎఫ్ పరిధిలో లేని వారిని గుర్తించడం కోసం ఈశ్రమ పథకాన్ని తీసుకొచ్చిందని వారికి ఏ రకంగా సహాయం చేస్తారో ప్రకటనలేదన్నారు.

# 5వ వార్డులో స్వచ్ఛ సర్వేక్షన్-2022



మధురవాడ (విజయభాను న్యూస్) : స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా తడి,పొడి చెత్తల పై ప్రజలకు అవగాహనా కార్యక్రమము మహా విశాఖ 5వ వార్డ్ శానిటరీ సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం స్వతంత్రనగర్ లో నిర్వహించారు. వార్డ్ సానిటరీ ఇన్స్పెక్టర్ సంతోష్ ఆధ్వర్యంలో సచివాలయ శానిటరీ సెక్రేటీరీలతో పర్యటించి ప్రజలకు తడి,పొడి,ప్రమాదకర చెత్తల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శానిటరీ సెక్రటరీలు సుప్రియ,సుధాకర్,రవి, మహేశ్వరి,చక్రవర్తి,ప్రగతి, నాగవేణి ల బృందం నివాసితులతో మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో చెత్తను పారవేయడం నేరమని, ఇళ్ల వద్దే చెత్తను వేరు చేసి పారిశుద్ధ్య వాహనాలకు అందించాలన్నారు అలాగే సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇళ్లల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్స్ స్వర్ణమ్మ, బోను శ్రీను సానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గీతం విద్యార్థికి అభినందనలు





సాగర్‌నగర్ : (విజయభాను న్యూస్) : కేంద్ర ప్రభుత్వ నైపుణ్య అభివృద్ధి మంత్రిత్వ శాఖ అనుబంధ విభాగం అయిన జాతీయ నైపుణ్య అభివృద్ధి సంస్థ (నేషనల్ స్కిల్ డవలప్‌మెంట్ కార్పోరేషన్) ఇటీవల జాతీయ స్థాయిలో నిర్వహించిన ఇండియా స్కిల్స్ నైపుణ్య పోటీలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎమ్‌సిఎ ప్రధమ సంవత్సరం విద్యార్థి రుత్తల శ్రీహరి బంగారు పతకం సాధించారు. సైబర్ సెక్యూరిటి విభాగంలో 26 రాష్ట్రాలకు చెందిన విద్యార్థులతో పోటీపడి గీతం విద్యార్థి ఈ ఘనతను సాధించడం విశేషం. జాతీయ స్థాయిలో బంగారు పతక విజేతలు ఈ ఏడాది చైనాలోని షాంగై నగరంలో జరిగే ప్రపంచ నైపుణ్య పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తారు. కాగా తాము ఈ ఘనత సాధించడంలో గీతం ఎమ్‌సిఏ విభాగం అధిపతి డాక్టర్ వేదవతి ప్రోత్సాహంతో పాటు అధ్యాపకుల సహకారం ఉపయోగ పడిందని శ్రీహరి తెలిపారు. జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన గీతం విద్యార్థి శ్రీహరిని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, సైన్స్ కళాశాల డీన్ ప్రొఫెసర్ ఎ.సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.శరత్‌చంద్ర బాబు అభినందించారు.

# ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం సందర్భంగా జివిఎంసిలో మొక్కలు నాటిన కమిషనర్



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మిశ బుధవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని బుధవారం ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 1971లో చిత్తడి నేలల ఆవశ్యకతను గుర్తించి, ప్రతి సంవత్సరము ఫిబ్రవరి 2వ తేదీన "థీం" జరుపుకోవడం జరుగుతుందన్నారు. చిత్తడి నేలల వలన అన్ని జీవరాశులు జీవనం సాగిస్తారని, పర్యావరణ సమతుల్యం అవుతుందని, ప్రభుత్వాలు నదీ పరివాహక ప్రాంతంలోని మైదాన ప్రాంతాల్లోనూ అడవుల పెంపకంపై దృష్టి సారించి అభివృద్ధి చేస్తున్నాయని తెలియజేశారు. పట్టణ ప్రాంతాలలో పర్యావరణం సమతుల్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ (యు.ఎన్.డి.పి.), జెవి రత్నం (గ్రీన్ క్లైమేట్) తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఆలస్యానికి తావు ఉండకూడదు

30 నాటికి ఇది ఈ ప్రక్రియ పూర్తి కావాలి. జులై 1 నాటికి వారికి కొత్త జీతాలు అందాలి. మిగిలిపోయిన 25శాతం ఉద్యోగులు ప్రొబేషన్ పరీక్షలను పూర్తిచేసేలా తగిన చర్యలు తీసుకోవాలి. మార్చి మొదటి వారంలో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్టుగా అధికారులు చెప్పారు. వారికి అవసరమైన శిక్షణ, సబ్జెక్టుపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు చెప్తున్నాం అలాగే ఉద్యోగుల సర్వీసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచాం. ఉద్యోగులకు మంచి జరగాలని సర్వీసును పెంచాం. దీనికి సంబంధించిన చర్యలు కూడా తీసుకోవాలి.

కోవిడ్ నివారణకు ఇదివరకు ఉన్న ఆంక్షలను కొనసాగిస్తున్నాం. మరో 2 వారాలపాటు రాత్రిపూట కర్ఫ్యూను, ఆంక్షలను కొనసాగిస్తూ ఇప్పటికే అధికారులు నోటిఫికేషన్ ఇచ్చారు. కచ్చితంగా ఈ ఆంక్షలను అమలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. ఆరోగ్యశాఖలో 39 వేలమందిని నియమిస్తున్నాం. ఇప్పటివరకూ 27 వేలమందిని రిక్రూట్‌చేశాం. మిగిలిన వారికి ఈనెలాఖరులోగా నియమించాలి డాక్టర్లు లేరు, నర్సులు లేరు, పారామెడికల్‌సిబ్బంది లేరనే మాట వినకూడదు. మార్చి 1 నుంచి ఈవిషయంలో కలెక్టర్లను బాధ్యులుగా చేస్తాను, అందుబాటులో ఉండడం, సమస్యలు చెప్పేవారిపట్ల సానుభూతితో ఉండడం అన్నది ప్రతి ఉద్యోగి బాధ్యత. దీనివల్ల చాలావరకు సమస్యలు తీరిపోతాయి. జగనన్న సంపూర్ణ గృహహక్కు పథకంద్వారా పూర్తి హక్కులు వారికి లభిస్తాయి. లబ్ధిదారుల్లో అవగాహన కల్పించండి డాక్యు మెంట్లు ఉన్న ఆస్తికీ, డాక్యుమెంట్లు లేని ఆస్తికీ ఉన్న తేడాను వారికి వివరించాలి. స్పందనకోసం కొత్తగా మనం ఆధునీకరించిన పోర్టల్‌ను ప్రారంభించాం. ఒకే అంశంపై మళ్లీ అర్జీ వస్తే..దాని పరిష్కారంపై నిర్దిష్ట ఎస్‌ఓపీని పాటించేలా చేయాలి, సుస్థిర ప్రగతి లక్ష్యాలపై కలెక్టర్లు దృష్టిపెట్టాలి. 43 సూచికలపై కలెక్టర్లు దృష్టిపెట్టాలి. ఈరంగాల్లో ప్రగతి ఎస్‌డీజీ లక్ష్యాలను చేరుకోవాలి. దీనివల్ల మన ప్రమాణాలు మరింత పెరుగుతాయి. దేశంలో అత్యుత్తమంగా నిలుస్తాం. దేశంమొత్తం మనవైపు చూస్తుంది ఫిబ్రవరి, మార్చి నెలల్లో అమలు చేయనున్న పథకాలు, కార్యక్రమాలు: జగనన్న చేదోడు ఫిబ్రవరి 8న వైఎస్సార్ ఇన్‌పుట్ సబ్సిడీ ( తాజాగా వరదల్లో నష్టపోయిన రైతులకు..)- ఫిబ్రవరి 15న జగనన్న తోడు (చిరు వ్యాపారులకు వడ్డీలేని రుణం) - ఫిబ్రవరి 22న మార్చి 8న విద్యా దీవెన, మార్చి 22న వసతి దీవెన

# టీటీడీ ఎఫ్‌సీఆర్‌ఏ రిజిస్ట్రేషన్ పునరుద్ధరించాలి

మంత్రిత్వ శాఖ తిరస్కరించడం విచారకరమని అన్నారు. గత డిసెంబర్ 31 నాటికి టీటీడీ సమర్పించిన వార్షిక రిటర్న్‌ల ప్రకారం టీటీడీ విదేశీ విరాళాల బ్యాంక్ ఖాతాలో 13.4 కోట్ల రూపాయలు జమ అయి ఉన్నాయి. డిసెంబర్ 2021 తర్వాత టీటీడీ ఎఫ్‌సీఆర్‌ఏ రిజిస్ట్రేషన్ పునరుద్ధరణ చేయనందున టీటీడీ వివిధ సామాజిక, విద్యా, ధార్మిక కార్యక్రమాలకు ఈ నిధులను వినియోగించుకోలేని నిస్సహాయ స్థితిలో ఉందని ఆయన తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా హిందువులలో తిరుమల తిరుపతి దేవస్థానానికి ఉన్న ప్రాధాన్యత, ప్రాచుర్యత దృష్ట్యా టీటీడీ చేపట్టే పలు కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగించేందుకు వీలుగా ప్రభుత్వం తక్షణమే ఈ సమస్యపై దృష్టి సారించి టీటీడీ ఎఫ్‌సీఆర్‌ఏ రిజిస్ట్రేషన్‌ను పునరుద్ధరించాలని విజయసాయి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# 22వ వార్డులో కొత్త ఫించన్లు పంపిణీ..



మద్దిలపాలెం (విజయభాను న్యూస్): జీవీఎంసీ 22వ వార్డు రాజీవ్ నగర్ సచివాలయంలో కొత్తగా మంజూరైన పింఛన్లు బుధవారం స్థానిక కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందించడమే ధ్యేయంగా పని చేస్తామన్నారు. వైస్సార్ పింఛన్ కానుక పథకంలో అర్హులైన వారందరికీ పింఛన్ మంజూరు చేయడానికి కృషి చేస్తానన్నారు. భర్త మృతి చెందిన దువ్వి అరుణకు వితంతు పింఛన్ మంజూరు చేశామన్నారు. వార్డులో వికలాంగ, వృద్ధ, వితంతు, ఒంటరి మహిళలకు పింఛన్లు ఎవరున్నా పింఛన్ కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ సెక్రటరీ అనిత, వెల్ఫేర్ కార్యదర్శి మదీనా, వలంటీర్ తేజు, పెసల శ్రీను పాల్గొన్నారు.

# సామాజిక సేవలో జివిఆర్



మధురవాడ (విజయభాను న్యూస్) : సామజిక సేవలో జివిఆర్ తనదైన శైలిలో దూసుకుపోతున్నారు మధురవాడ పరిసర ప్రాంతాల్లో దోమల బెడదతో ప్రజలు పడుతున్న ఇక్కట్లకు స్వస్తి చెప్పేందుకు దోమల నివారణ ఫాగింగ్ సమకూర్చారు. అందరివాడిగా, వైయస్సార్సిపి నాయకుడుగా, నగరాల యూత్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు గరే వెంకటరమణ (జి.వి.ఆర్) అందరకి సుపరిచితుడే బుధవారం బక్కన్నపాలెంలో గల తన నివాసం వద్ద ఆయన సొంత ఖర్చులతో ఏర్పాటుచేసిన దోమల నివారణ ఫాగింగ్ యంత్రాన్ని స్థానికులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జి.వి.ఆర్ మాట్లాడుతూ మధురవాడ పరిధిలో దోమలు అధికంగా వృద్ధి చెంది వ్యాప్తిచెందుతున్నాయని జీవీఎంసీ సిబ్బంది ఎంతగానో శ్రమించిన ఫలితం సూన్యంగానే ఉంటుందని, అందువలన తన వంతు సహకారాన్ని ప్రజలకు అందించాలనే ఉద్దేశ్యంతో దోమల నివారణ ఫాగింగ్ యంత్రాన్ని కొనుగోలు చేసి ప్రజావససారాలకు అందించామని అన్నారు. ప్రతిరోజు సాయంత్రం 6గంటల నుండి 8గంటల వరకు ప్రభుత్వ కార్యాలయాలకు, పాఠశాలలకు, ఆసుపత్రులకు, మధురవాడ పరిసర ప్రాంతాల ప్రజలకు ఉచితంగా సేవలు అందించనున్నామని అన్నారు. అవసరమైన వారు తమకు ముందుగా చరవాని సంఖ్య 8919139891 కు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోతిన తమ్మినాయుడు, బంక పోతురాజు, పోతిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరు రెవెన్యూ డివిజన్‌ను ప్రకాశం జిల్లాలోనే కొనసాగించాలి




అమరావతి (విజయభాను న్యూస్): కందుకూరు రెవిన్యూ డివిజన్ ను ప్రకాశం జిల్లాలోనే కొనసాగించాలని రెవిన్యూ డివిజన్ హెూదాను యధాతధంగా కందుకూరు లోనే ఉంచాలని కోరుతూ తాడేపల్లి లోని క్యాంప్ కార్యాలయంలో టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి కి మర్యాదపూర్వకంగా కలుసుకుని వినతిపత్రం అందజేసిన ఏం ఎల్ సీ తూమాటి మాధవరావు.

# కేంద్ర బడ్జెట్ నిరాశపరిచినా, టీడీపీ పండగ చేసుకుంటోంది

**- నిర్లక్ష్యం చేయబడ్డ అంశాలపై బడ్జెట్ సమావేశాల్లో వాణిని వినిపిస్తాం**

**- యుకే పాఠశాలతో ఒప్పందం కుదుర్చుకున్న విశాఖ ఉపాధ్యాయుడి చొరవ ప్రశంసనీయం**

**- ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : కేంద్ర బడ్జెట్ సామాన్యులను నిరాశపరిచినా దేశవ్యాప్తంగా నేషనల్ టెలీ మెంటల్ హెల్త్ సెంటర్ల ఏర్పాటు ప్రకటనతో టీడీపీ పండగ చేసుకుంటోందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రదాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. బుదవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. చంద్రన్న, పప్పన్న, అచ్చన్న, బుచ్చన్న, వెంకన్నమెదలగు మానసిన రోగులు తమ మానసిక రుగ్మతల నుంచి కోలుకోవచ్చని ఆశిస్తూ పండగ చేసుకుంటున్నారని, టీడీపీ కార్యకర్తలదీ అదే ఆశని అన్నారు.

ప్రస్థుత బడ్జెట్ సమావేశాల కోసం వ్యూహరచన చేసేందుకు న్యూఢిల్లీలోని తన అధికారిక నివాసంలో బుదవారం వైసీపీ లోక్‌సభ ఫ్లోర్ లీడర్ పీవీ మిధున్‌తో కలిసి పార్లమెంటరీ సమావేశాన్ని నిర్వహించామని అన్నారు. అత్యున్నత స్థాయిలో నిర్ణయం తీసుకోవడంలో నిర్లక్ష్యం చేయబడిన ఏపి మరియు మధ్యతరగతి చెందిన అనేక సమస్యలను ఈ సమావేశాల్లో లేవనెత్తనున్నట్టు తెలిపారు.

విద్యార్థులకు జంట తరగతులను అందించడానికి వైజాగ్‌లోని ఒక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు యుకే పాఠశాలతో ఒప్పందం కుదుర్చుకోవడం ప్రశంసనీయమైన చొరవని అన్నారు. ఈ చొరవతో విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి అనుభవం పొందుతారని, విద్య, అభ్యాస నాణ్యత మెరుగుపడుతుందని అన్నారు.

# యానాం అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు మంజూరు



యానాం (విజయభాను న్యూస్) : యానాం నియోజకవర్గ పరిధిలో 33 అభివృద్ధి పనుల నిమిత్తం ఓఎన్జిసి ద్వారా సిఎస్ఆర్ నిధులు రూ 19.05 కోట్లు మంజూరు కి ముఖ్య మంత్రి ఎన్ రంగస్వామి స్థానికంగా డెవలప్మెంట్ ప్రాజెక్టుకి 19.05 కోట్లు, అంబేద్కర్ విజ్ఞాన భవన్ నిర్వహణకు రూ.50లక్షలు మంజూరు చేశారు అన్నారు. విజ్ఞాన భవన్ 50 లక్షలు జమ చేసేందుకు ఖాతాల వివరాలు పరిపాలన అధికారిని పరిశ్రమల శాఖ డైరెక్టర్ కోరారని పుదుచ్చేరి ప్రభుత్వ డీల్లీ అధికార ప్రతినిధి మల్లాడి కృష్ణా రావు అన్నారు. ఈ మేరకు పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామి, పరిశ్రమల శాఖ మంత్రి నమశ్శివాయం, కార్యదర్శి టి.అరుణ్, అదనపు కార్యదర్శి వైఎల్ఎన్ రెడ్డితో చర్చించి లేఖ విడుదల చేయించడం జరిగింది అని ముఖ్యమంత్రి సమక్షంలో గత నెలలో ఓఎన్జిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తదితర అధికారులతో నిర్వహించిన చర్చల ఫలితంగా దరియలతిప్ప ఐలాండ్ నెంబర్ 3లో ఎస్సీ సొసైటీ రైతులకు నిర్ణీత గడువులోగా పరిహారం చెల్లించాలని చమురు సంస్థలకు పుదుచ్చేరి ప్రభుత్వ ఆదేశించారని అన్నారు.

వీరు అందరికీ యానాం ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు మల్లాడి తెలిపారు.

### విశాఖ ఉత్తర నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు సమక్షంలో

# తెలుగు యువత నూతన కమిటీల ప్రకటన

**నూతన కమిటీ సభ్యులు పార్టీ పటిష్టతకు కృషి చేయాలి : గంటా**



విశాఖపట్నం (విజయ భాను న్యూస్) : విశాఖ పార్లమెంటరీ పార్టీ తెలుగు యువత నూతన కమిటీ మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గ తెలుగు యువత నూతన కమిటీలను మాజీ మంత్రివర్యులు విశాఖ ఉత్తర నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు సమక్షంలో....

విశాఖ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, నియోజకవర్గ ఇన్చార్జి ప్రిజయ్ బాబు, జిల్లా పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రకటించిడమైనది. ఈ సందర్భంగా గౌరవ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి యువత కృషి చేయాలని, దేశం లో తెలుగు దేశం పార్టీ క్రమశిక్షణ గల పార్టీ అని నూతన కమిటీ సభ్యులు పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో....

విశాఖ పార్లమెంటరీ పార్టీ తెలుగు యువత అధ్యక్షులు తాతాజీ, ప్రధాన కార్యదర్శి పెంటి రాజు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పూడిమడక లైట్ హౌస్‌ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలి




అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : పూడిమడక లైట్ హౌస్ ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని సర్పంచ్ చేపల సుహాసిని వెంకటరమణ కోరారు. లైట్ హౌస్ అండ్ లైట్స్ షిప్స్ డిప్యూటీ డైరెక్టర్ నవీన్ కు వినతి పత్రం అందజేశారు . పూడిమడక లైట్ హౌస్ గేటు దగ్గర ఉన్న స్థలాన్ని, పూడిమడక పంచాయతీ ప్రజలకు అవసరాల నిమిత్తం ఆ స్థలాన్ని కేటాయిం చాలని , ఆ స్థలంలో ఎమ్మెల్యే కన్నబాబు సూచనలతో ఏషియన్ పెయింట్స్ సి.ఎస్.ఆర్ నిధులతో సులబ్ కాంప్లెక్స్ నిర్మించుటకు పూడిమడక పంచాయతీ వారు కోరుతున్నామన్నారు.

అలాగే గేటు ఎదురుగా ఉన్న సెంట్రల్ గవర్నమెంట్ రోడ్డును అభివృద్ధి చేయాలన్నారు . పార్కులు , రోడ్డు నిర్మించి లైట్ హౌస్ ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలన్నారు . వినతి పత్రం అందించిన వారిలో వైఎస్ఆర్ సిపి జిల్లా కార్యదర్శి పోలవరపు పారునాయుడు, ఉప సర్పంచ్ లక్ష్మి రవి, అర్జీల కాసుబాబు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ లో నూతన ముఖ్యమంత్రి కావాలి

- భారత రాజ్యాంగం వల్లే తెలంగాణ ముఖ్యమంత్రి ఇంట్లో అన్ని పదవులు
- కెసిఆర్ నోరు అదుపులో పెట్టుకోకపోతే తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుంది
- నర్సీపట్నం డివిజన్ కేంద్రంలో దళిత సంఘాల నాయకులు హెచ్చరించారు



నర్సీపట్నం (విజయభాను న్యూస్) : తెలంగాణకు నూతన ముఖ్యమంత్రి కావాలి అని కేసీఆర్ ని సవాల్ చేశారు.భారత రాజ్యాంగం వలననే ఈరోజు అందరూ పదవులు పొందగలుగుతున్నారు అని ముఖ్యంగా మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలు పదవులు అనుభవిస్తున్నారని దళిత సంఘాల నాయకులు అన్నారు. బుధవారం నర్సీపట్నం డివిజన్ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యాఖ్యలు విచారకరమన్నారు. తన కూతురు మంత్రి కావడానికి భారత రాజ్యాంగం కారణమని గుర్తించాలన్నారు. వారి రాష్ట్రం వేరుగా పెట్టుకోడానికి, పార్టీ స్థాపించడానికి భారత రాజ్యాంగంలోని సూచికలే ఆధారం అయ్యాయి అన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ఇప్పటికే ఎస్సీ ఎస్టీలు అనేక రకాలైన అణచివేతకు గురవడానికి కారణం భారత రాజ్యాంగం సక్రమంగా అమలు చేయకపోవడం వల్లనే అన్నారు. చేతనైతే రాజ్యాంగంలోని ఫలాలను దళితులకు అందించాలని, ఎన్నికల హామీల్లో ఇచ్చిన మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వారికిచ్చి తన నిజాయితీని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు యమ్ అప్పలరాజు, దళిత హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు యాదగిరి దాసు, ఏరియా ఆసుపత్రి అడ్వైజరీ కమిటీ మెంబరు ఆరుగొల్లు రాజబాబు, దేవస్థానం చైర్మన్ ధనిమిరెడ్డి నాగు, గొలుగొండ మండలం వైసిపి యూత్ అధ్యక్షుడు మాకిరెడ్డి రామకృష్ణ నాయుడు, న్యాయవాది..భగీరథ,రెల్లి సంఘం నాయకులు లోవరాజు,ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం.సతీష్, ప్రముఖ అంబేద్కర్ వాది అల్లంపల్లి ఈశ్వరరావు,చెవల నాగేశ్వరరావు స్థానిక అభీద్ సెంటర్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ అందించారు

**- ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు**




దేవరాపల్లి (విజయభాను న్యూస్) : రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు, పింఛన్ అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందని ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కర రావు అన్నారు. మండల కేంద్రం దేవరాపల్లి మేజర్ పంచాయతీలో గల రెండు గ్రామ సచివాలయాల పరిధిలో 44 మంది లబ్ధిదారులకు నూతనంగా వివిధ రకాల పెన్షన్లు మంజూరు అయ్యాయి. వీరికి బుధవారం వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరికీ సంక్షేమ పాలన అందిస్తున్న సీఎం సార్ కు కృతజ్ఞతలు తెలిపారు. లబ్ధిదారులు థాంక్యూ సీఎం సార్ అంటూ నినాదాలు చేశారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామ సచివాలయంలోనూ కొత్త పింఛన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, మాలిబాబు, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, వార్డు మెంబర్లు వేచలపు అప్పలనాయుడు, గాలి సూర్య లక్ష్మి, వరదపు లలితనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పెరటికోళ్ళ పెంపకంతో మహిళలుకు అదాయం

**పరవాడ ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి శ్రీనువాస్**



పరవాడ (విజయభాను న్యూస్) : పెరటికోళ్ళ పెంపకంతో మహిళలుకు అధికఅదాయం లభిస్తుంది అని పరవాడ ఎంపిపి పైల వెంకటపద్మ లక్ష్మి శ్రీనువాస్ అన్నారు.బుధవారం మండలానికి మంజూరైన 200 పెరటికోళ్ళు యూనిట్ల్ ను బుధవారం లబ్దిదారులుకు ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనువాస్ పంపిణీ చేసారు. అనంతరము అమె మాట్లడుతూ డ్వాక్రా సంఘాలులో గల మహి ళలుకు అర్ధిక అదాయం కల్పించేదిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసు కుంటుంది అని అన్నారు. ఇంటి వద్దనే ఉంటూ పెరటికొళ్ళు పెంచుకుంటూ అదనపు అదాయం పొందడానికి తక్కువ ధరకే ప్రభుత్వం యూనిట్లు అందిస్తుంది అని అన్నారు. వెలుగు ఎపిఎం జి.సాయిరమేష్ మాట్లడుతూ ఒక్కొ యూనిట్ కు లబ్దిదారు 4400రూపాయాలు చెల్లిస్తే మూడు కోడి పుంజులుతోపాటు 8కోడి పెట్టలును అందిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరపురపు అప్పల నాయుడు, మాజీసర్పంచ్ చుక్క రామునాయుడు, వైస్ సర్పంచ్ బండారు రామారావు,పెందుర్తి అగ్రిగోల్డ్ బాదితుల బాసట కమిటి కన్వీనర్ పైల హరేష్, చల్లా కనకారావు తథితర్లు పాల్గోన్నారు.

# బీసీల సముచిత స్థానం కల్పించడంలో వైసీపీ విఫలం

**- కాంగ్రెస్ బీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోట వాసుదేవరావు**




అక్కయ్యపాలెం (విజయ భాను న్యూస్) : బీసీలకు సముచిత స్థానం కల్పించడంలో వైసిపి మసిపూసిన మారేడు కాయగా చూపిస్తున్నారని కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోట వాసుదేవరావు ధ్వజమెత్తారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో తోట వాసుదేవరావు ఆధ్వర్యంలో అధ్యక్షుడు గొంప గోవిందరాజు చేతుల మీదగా బీసీ సెల్ చైర్మన్ నలుకుర్తి వెంకటేశ్వర రావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలను అణగదొక్కే యోచన మానుకోవాలన్నారు.

ప్రజలను మభ్యపెడుతూ కేంద్రం నుండి వస్తున్న పథకాలను అందించకపోవడం దుర్మార్గమన్నారు. అలాగే కులవృత్తుల కోసం గతంలో పరికరాలు కొనుగోలు చేసేందుకు ఆర్థిక సాయం అందించేవారన్నారు. బీసీలను ఆర్థికంగా అభివృద్ధి చేసే అనేక పథకాలు నేడు కనుమరు గయ్యాయని వెల్లడించారు. బీసీల కోసం నిరంతరం పోరాడుతున్న నలుకుర్తి వెంకటేశ్వరరావు మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు గొంప గోవింద రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్యులకు పేదలకు తీవ్ర అన్యాయం తలపెట్టింది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్తోనే పేద మధ్యతరగతి ప్రజలకు మరల మంచి రోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో గుత్తుల శ్రీనివాస్, పరదేశి, సత్య ప్రసాద్, శ్రీనివాస్, తుపాకుల ఈశ్వర రావు, కె.వి.ఎస్.నారాయణ, సత్యనారాయణ రాజు పాల్గొన్నారు.

### దక్షిణ శాసనసభ్యుడు వాసుపల్లి గణేష్ కుమార్‌కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన

## 35వవార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు



అక్కయ్యపాలెం, (విజయభాను న్యూస్) : దక్షిణ శాసనసభ్యుడు వాసుపల్లి గణేష్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా జీవీఎంసీ 35 వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు తన అనుచరులతో కలిసి వాసుపల్లికి పుట్టినరోజు శుభా కాంక్షలు తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే కార్యాలయంలో వాసుపల్లిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాలతో సత్కరించి పుట్టినరోజు శుభా కాంక్షలు తెలిపారు. విల్లూరి వెంట వార్డు వైఎస్ ఆర్సిపి నాయ కులు, కార్య కర్తలు అభిమానులు హాజరై వాసుపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# అనుమతి లేని లేఅవుట్‌లో హెచ్చరిక బోర్డులు



మాకవరపాలెం (విజయభాను న్యూస్) : మండలంలోని తామరం గ్రామంలో పంచాయతీ అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన ఇళ్ల స్థలాల లేఅవుట్‌లో పంచాయతీ కార్యదర్శి కృష్ణ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. సర్వే నెంబరు 4, 5, 6, 11ల్లో 1.6 ఎకరాల్లో అనుమతి లేకుండా లేఅవుట్ వేశారని ఈ విషయాన్ని కొనుగోలుదారుల గమనించాలని సూచించారు.

# విజయభాను

## సంపాదకీయం

### ఉదాసీనత పనికిరాదు

కోవిడ్-19 మహమ్మారి వచ్చి రెండేళ్లయినా ప్రపంచాన్ని ఇప్పటికీ అది వణికిస్తూనే ఉంది. కోవిడ్ థర్డ్ వేవ్ మన దేశంలో సామూహిక వ్యాప్తి దశకు చేరుకున్నట్టు ప్రభుత్వం అంగీకరించింది. సామూహిక వ్యాప్తి అంటే వైరస్ ఎవరి నుంచి వచ్చిందో గుర్తించలేని స్థితికి చేరుకోవడమన్నమాట. ఇన్సాకాగ్ (ఇండియన్ సార్స్-కోవిడ్ జినోమిక్స్ సీక్వెన్సింగ్ కన్సార్టియం) కోవిడ్ పరిస్థితిపై ఇచ్చిన వారాంతపు నివేదికలో ఈ విషయం వెల్లడించగానే ప్రభుత్వం దానికి అంగీకరించింది. డెల్టాతో పోల్చితే ఒమిక్రాన్ తీవ్రత తక్కువే అయినా దాని కన్నా వేగంగా వ్యాప్తి చెందుతుంది. ఒమిక్రాన్ సోకినవారిలో లక్షణాలు స్వల్పంగా ఉండడం, ఆసుపత్రుల్లో చేరే రోగుల సంఖ్య స్వల్పంగా ఉండడం, అంతకుముందు వచ్చిన ఆల్ఫా, డెల్టాలతో పోల్చితే ప్రాణ నష్టం కూడా కొంత తక్కువగా ఉండడంతో ప్రభుత్వం సామూహిక వ్యాప్తి దశను అంగీకరించింది. మొదటి వేవ్ ప్రారంభ దశలో అంటే 2020 ఫిబ్రవరిలో 15 కేసులు బయటపడగానే అమెరికా దానిని సామూహిక వ్యాప్తి దశకు చేరినట్లు ప్రకటించింది. భారత్ మాత్రం 2020 అక్టోబర్ లో దీనిని అంగీకరించినా, అది కూడా కొద్ది రాష్ట్రాల్లోని కొన్ని జిల్లాలకు మాత్రమే పరిమితమని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి హర్షవర్థన్ సింగ్ సెలవిచ్చారు. మోడీ అసమర్థ నిర్వాకాన్ని కప్పిపుచ్చేయత్నమే తప్ప ఇది మరొకటి కాదు. 2021 మే నెలలో పెద్దయెత్తున విరుచుకుపడిన రెండో వేవ్‌లో కోవిడ్ కేసులు విపరీతంగా పెరిగి, ఆసుపత్రుల్లో బెడ్ల కొరత, ఆక్సిజన్ కొరత, శివ గంగ శవగంగగా మారడం వంటి భయానక పరిస్థితి నెలకొన్నప్పుడూ సామూహిక వ్యాప్తి దశకు కోవిడ్ చేరిందనే విషయాన్ని గుర్తించేందుకు ప్రభుత్వం నిరాకరించింది. కోవిడ్ మరణాల విషయంలో వాస్తవాలను ప్రభుత్వం దాచిపెడుతోందన్న విమర్శలు గుప్పుమన్నాయి. ప్రస్తుతం వ్యాక్సిన్ల వల్లకానీ, ఇప్పటికే వైరస్ బారిన పడడం వల్ల కానీ చాలా మందిలో హైబ్రిడ్ ఇమ్యూనిటీ పెరిగింది. ఒమిక్రాన్ వేరియంట్ తీవ్రత తక్కువగా ఉండడంతో కోవిడ్ విరగడ అయినట్టు భావించి, ట్రేసింగ్, టెస్టింగ్‌పై అశ్రద్ధ వహిస్తున్నది. సామూహిక వ్యాప్తి స్థాయికి వచ్చాక కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. ఆసుపత్రుల్లో చేరేవారి సంఖ్య, ఐసియు కేసులతోబాటు మరణాలు పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచవ్యాపితంగా రోజుకు 22 లక్షల కేసులు 50 వేల మరణాలు నమోదవుతున్నాయి. మన దేశంలో ఒక్క రోజులోనే నాలుగు లక్షల కేసులు, 489 మరణాలు చోటు చేసుకున్నాయి. గడచిన 241 రోజుల్లో ఇదే అత్యధికం. ఆసుపత్రుల్లో చేరుతున్నవారు, మృతుల్లో ఎక్కువమంది వ్యాక్సిన్ వేయించుకోనివారు, వయసు పైబడినవారు, శ్వాసకోశ సంబంధ వ్యాధులు, ఇతర వ్యాధులతో బాధపడుతున్నవారేనని నివేదికలు ఘోషిస్తున్నాయి. కోవిడ్‌ను ఎదుర్కోవడంలో వ్యాక్సిన్ అత్యంత కీలకం. దీనర్థం వ్యాక్సినే కోవిడ్‌ను పూర్తిగా నివారిస్తుందని కాదు. వ్యాక్సిన్ వేయించుకున్నవారికి కోవిడ్ వచ్చినా ప్రాణాపాయ స్థితి పెద్దగా ఉండదు. వ్యాక్సిన్‌తో బాటు శాస్త్రీయమైన పద్ధతులు అనుసరించేందుకు, ప్రజారోగ్య వ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఈ మూడు అంశాల్లోను కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నది. మూడో వేవ్ ముంచుకొస్తుందని ముందుగానే హెచ్చరికలు ఉన్నా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేసేందుకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఫలితంగా ఇప్పటికీ 50 కోట్ల మందికి టీకా అందని పరిస్థితి. వీరందరికీ టీకాలు వేయాలంటే మరో వంద కోట్లు డోసులు అవసరం. దేశ జనాభా మొత్తానికి బూస్టర్ డోసులు ఇవ్వాలంటే మరో 140 కోట్ల డోసులు కావాలి. హెల్త్ వర్కర్లల్లో 5.5 శాతం, ఫ్రంట్‌లైన్ వర్కర్లలో 6.8 శాతం, అరవై ఏళ్లు పైబడిన వారిలో 16.2 శాతం మందికి ఇప్పటికీ వ్యాక్సిన్ రెండు డోసులు అందలేదు. ఈ స్థితిలో వ్యాక్సిన్ ఉత్పత్తిని పెంచడానికి బదులు ఆ కంపెనీలకు ఇచ్చే ఆర్డరు ప్రభుత్వం తగ్గించడం అత్యంత బాధ్యతారాహిత్యం. మొదటి రెండు వేవ్‌ల అనుభవం తరువాత కూడా ప్రజారోగ్య వ్యవస్థ పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. ప్రభుత్వ తీరు చూస్తుంటే కోవిడ్ మహమ్మారి మామూలు జలుబు లాంటిదేనని, ఇది ముగింపు దశకు వచ్చేసిందని భావిస్తున్నట్లుగా ఉంది. ఇది చాలా ప్రమాదకరం. ఒమిక్రానే చివరి వేరియంట్ కాదు, మరిన్ని వేరియంట్లు పుట్టుకొచ్చే అవకాశాలు ఉన్నాయని డబ్ల్యుహెచ్‌ఓ వంటి అంతర్జాతీయ సంస్థలు హెచ్చరిస్తున్నందున దీనిపై ఉదాసీనత ఎంతమాత్రం పనికిరాదు.

## శ్రీ మాధవ యువజన సమాజం అభివృద్ధే ధ్యేయం

-ముందు ముందు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు

- శ్రీ మాధవ యువజన సమాజం ఆధ్వర్యంలో నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన అధ్యక్షులు సనపల బంగారు రాజు



మాధవధార (విజయభాను న్యూస్) : శ్రీ మాధవ యువజన సమాజం ఆధ్వర్యంలో నూతన భవన నిర్మాణానికి శ్రీ మాధవ యువజన సమాజం అధ్యక్షులు సనపల బంగారు రాజు బుధవారం సమాజం ఆవరణలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ మాధవ యువజన సమాజం అభివృద్ధి లో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో శ్రీ మాధవ యువజన సమాజం కార్యదర్శి సనపల ప్రసన్నకుమార్, పూజారి మధుసూదన రావు, పూజారి ఉదయ్ కుమార్ , సనపల నరసింహస్వామి, సనపల శ్రీనివాసం, సనపల వరాహ నరసింహం, పప్పల గౌరీ శంకర్ రావు, సనపల మాధవరావు, కె వి ఆర్ మూర్తి, గొండు భాస్కరరావు, సనపల అనిల్ కుమార్, మూల రాము తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ స్టేషన్ ప్రారంభం

- స్థానికులకు ఉపాధి కల్పించడం అభినందనీయం
- విశాఖపట్నం రేంజ్ ఐజి ఎల్ కే వి.రంగారావు, జిల్లా ఎస్పీ బొడ్డేపల్లి కృష్ణారావు



నక్కపల్లి /విశాఖ రూరల్ (విజయభాను న్యూస్) : విశాఖపట్నం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సహకారంతో నక్కపల్లి మండలం హెడ్ కోటర్ లో పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ స్టేషన్ ను విశాఖపట్నం రేంజ్ ఐజి ఎల్ కే వి.రంగారావు, జిల్లా ఎస్పీ బొడ్డేపల్లి కృష్ణారావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.

ఈ పెట్రోల్ స్టేషన్ లో సేల్స్ మాన్ గా పని చేసేందుకు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన 12 మంది యువతకు ఉపాధి కల్పించారు. నక్కపల్లి మండల కేంద్రం, నక్కపల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా, జాతీయ రహదారి పక్కన(ఎన్.హెచ్ 16) పెట్రోలు స్టేషన్ రావడంపట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు కొన్ని కిలోమీటర్లు వెళ్తే గాని పెట్రోల్ దొరికేది కాదు, అటువంటిది మండల ప్రజలకు ఈ పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ స్టేషన్ రావడం మరియు పోలీస్ శాఖ నిర్వహిస్తుండడం , నాణ్యమైన, ఖచ్చితమైన పెట్రోల్ లభిస్తుందనే భరోసా కలిగింది. ఇప్పటికే జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కైలాసగిరి, విశాఖపట్నం మరియు చోడవరంలోని పెట్రోల్ బంకులు వినియోగదారుల ఆదరణ చూరగొంది. నక్కపల్లి పెట్రోల్ స్టేషన్ డీజిల్ 20,000 లీటర్లు , పెట్రోలు 15,000 లీటర్లు నిల్వ సామర్థ్యం కలిగి ఉంది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నర్సీపట్నం సబ్ డివిజన్ మణికంఠ చందోలు ఐపీఎస్., అదనపు ఎస్పీ బి.లక్ష్మీనారాయణ (క్రైమ్స్), ఆర్ పి ఎల్. శాంతి కుమార్ డి.ఎస్.పి ఏఆర్., భారత్ పెట్రోలియం అధికారులైనా సుజిత్, ఋషి కుమార్, జిష్ణు, ఇన్స్పెక్టర్లు నారాయణరావు, వెంకట్రావు, రామకృష్ణ, అరవింద్ కిషోర్ మరియు సతీష్, సబ్ ఇన్స్పెక్టర్ వెంకన్న, నాయుడు తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## కవి సమయం

### మధుర భాషణం

మధుర భాషణం శాంతిమయ జీవవానికి సోపానం
ఓదార్పు నిచ్చే ఒక మంచి మాట
వెన్నెల లాంటి చల్లదన్నానిచ్చే ఒక హిత వచనం
జీవితాలను ధైర్యమిచ్చి నిలబెడతాయి
ప్రేమతో కూడిన మధురమైన పలుకులు
నడి సంద్రం లో కొట్టుకొని పోవు వారికి దొరికే ఆలంబన వంటివి
మధుర భాషణం గావించలేని వారు రజో గుణ సంపన్నులు
అసుర సమానులు, అనుక్షణం కొండంత పాపాన్ని సమకూర్చుకుందురు
కటువైన మాటలు గోడకు కొట్టిన బంతుల వంటివి
మరింత వేగం గా, తీవ్రం గా, కటువుగా వచ్చి విసిరిన వారికే తగులును
మనం నాటిన విత్తనాల పంట మనమే అనుభవించక తప్పదు
మధుర భాషణమును చేసిన బుద్ధుడు, మహమ్మద్, జీసస్ మనకు ఆధారం
అందుకే సమాజం లో సత్యం, ధర్మం, అహింస స్థాపనకు
ఆనందమయ సమ సమాజ నిర్మాణమునకు
మధుర భాషణమనే సద్గుణమును అలవర్చుకుందాం
మహనీయిలుగా చరిత్రలో సుస్థిర స్థానమును సాధించుకుందాం

... కవిత రచన
సి. ప్రతాప్

## పంచాంగం

మాసం : మాఘ; తిథి : విదియ ఉ.8.38; శతభిషం రా.7.29; రా.వ.1.50ల 3.26.

గురువారం 03-02-2022

a **మేషం** : మీ వాగ్ధాటి, నిజాయితీలు ఎదుటివారిని ఆకట్టుకుంటాయి. స్త్రీల ఆరోగ్యంలో మెళకువ అవసరం. ఆత్మీయులకు విలువైన కానుకలు అందజేస్తారు. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు యత్నాలు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు.b **వృషభం** :బంధు మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. మీ శ్రీమతి సలహా పాటించడం వల్ల ప్రయోజనం ఉంటుంది. దీర్ఘకాలికంగా ఆగిపోయిన ధనం చేతికి వస్తుంది. లక్ష్య సాధనపై దృష్టి పెట్టడానికి సరైన సమయం. స్థిరాస్తుల అభివృద్ధి, కొనుగోలు యత్నాల విషయాలలో పునరాలోచన అవసరం.C **మిధునం** :ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. బంధు మిత్రుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు. ఫైనాన్సు, చిట్‌ఫండ్ రంగాల వారికి ఖాతాదారుల నుంచి ఒత్తిడి, చికాకులు ఎదుర్కొంటారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం.d **కర్కాటకం** : ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయికతో ఒక వ్యవహారం సానుకూలం అవుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంటర్వ్యూలలో మెళుకవ అవసరం. ఖర్చులు అధికమవుతాయి.
e **సింహం** :ఆత్మీయుల మధ్య కానుకలు పరస్పరం ఇచ్చిపుచ్చుకుంటారు. నూతన వ్యాపారాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. అవగాహన లేని విషయాలకు దూరంగా ఉంటే మంచిది. దంపతుల మధ్య కొత్తకొత్త విషయాలు చర్చకు వస్తాయి. ఖర్చులు అధికం అయినా ప్రయోజనకంగా ఉంటాయి. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి.f **కన్య** : వ్యాపారాల్లో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. నిరుద్యోగులు ఇంటర్వ్యూల్లో రాణిస్తారు. మీ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ పెరుగుతుంది. చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కొంటారు. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందులెదుర్కొంటారు.g **తుల** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు చక్కగా పరిష్కరిస్తారు. ప్రముఖుల కలయిక ఆశించిన ప్రయోజనం ఉంటుంది. నూతన పరిచయాలు, సంబంధ బాంధవ్యాలు మీ పురోభివృద్ధికి ఎంతగానో సహకరిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఆటంకాలను అధికమిస్తారు. స్త్రీలకు ఆరోగ్యంలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు అశాజనకం.h **వృశ్చికం** :స్త్రీలు పని దృష్ట్యా ఒత్తిడి, చికాకులకు ఎదుర్కొంటారు. ఏ విషయంపై అయినా స్పందించే ముందు పరిణామాలు ఎలా ఉంటాయో మరొక్కసారి ఆలోచించండి. చేతి వృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. ప్రేమికులకు పెద్దల నుంచి ప్రోత్సాహం, సన్నిహితుల సహకారం ఉంటాయి. నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలకు లోనవుతారు.i**ధనుస్సు** :ఆర్థిక వ్యవహారాలు, నూతన పెట్టుబడులకు సంబంధించి స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. నిరుద్యోగులకు మధ్యవర్తుల పట్ల అప్రమత్తత అవసరం. స్త్రీలు, గృహోపకరణాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. దూర ప్రయాణాలలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. మీ మనసుకు ఊరట, ఉల్లాసం కలిగించే సంఘటనలు జరుగుతాయి.j **మకరం** : మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మనసులో భయాందోళనలూ అనుమానాలూ ఉన్నా, ధాంభికం ప్రదర్శించి పనులు సాఫీగా పూర్తి చేస్తారు. మీ అభిప్రాయాలకు తగిన వ్యక్తితో పరిచయాలేర్పడతాయి. స్వయంకృషితో వ్యాపారాలలో బాగా రాణిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. k **కుంభం** :కుటుంబీకులతో కలిసి నూతన ప్రదేశాలను సందర్శిస్తారు. మిత్రుల, సహోదరుల సాయంతో మీ పనులు సులువుగా పూర్తి చేయగలుగుతారు. వృత్తి కళా రంగాలలో మీ ప్రాధాన్యత అధికమవుతుంది. అనుకోని మార్పులు ఏర్పడటంతో రోజువారీ మీ కార్యక్రమాలు సకాలంలో జరుగక అసహనం పెరుగుతుంది. L **మీనం** : ఇంటా బయటా కూడా తలపెట్టుకున్న పనులకు ఆటంకాలు తప్పకపోవచ్చు. ప్రచారసాధనాలు, రవాణా రంగాల్లో మీ పెట్టుబడులు సత్ఫలితాలనిస్తాయి. విహార స్థలాలు, దేవాలయాలను సందర్శిస్తారు.

## స్టీల్‌ప్లాంట్ రక్షణకోసం డిజిటల్ సిగ్నేచర్ క్యాంపెయిన్ ప్రారంభం

- స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వరంగ సంస్థలు ఉండటం వల్లే విశాఖపట్నం అభివృద్ధి

-ఏయూ జర్నలిజం డిపార్టుమెంట్ హెడ్ ప్రొ.డి.వి.ఆర్.కె.మూర్తి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : 32 మంది ప్రాణత్యాగం, 66 గ్రామాలు, 16500 మంది రైతులు 22వేల ఎకరాల భూమి త్యాగంతో సాధించుకున్న విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్‌వారి చేతుల్లోకి వెళ్ళకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఎయు జర్నలిజం డిపార్టుమెంట్ హెడ్ ప్రొ?డి.వి.ఆర్.కె.మూర్తి తెలిపారు. బుధవారం ఆంధ్రా యూనివర్శిటీ జర్నలిజయం డిపార్టుమెంట్‌లో కోటి సంతకాల సేకరణలో భాగంగా డిజిటల్ సిగ్నేచర్ క్యాంపెయిన్‌ను ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వరంగ సంస్థలు ఉండటం వల్లే విశాఖపట్నం అభివృద్ధి చెందిందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు పట్టుకొమ్మలుగా ఉండటంతో పాటు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. సిగ్నేచర్ క్యాంపెయిన్‌లో స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కమిటీ చైర్మెన్, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సి.హెచ్. నరసింగరావు పాల్గొని మాట్లాడుతూ విశాఖఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదం నాడు యూనివర్శిటీ విద్యార్థులే కీలకపాత్ర పోషించి ఉద్యమం నడిపారని గుర్తుచేశారు. స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు కేటాయించకపోగా ఉన్న ప్లాంట్‌ను అమ్మేస్తామని బరితెగిస్తుందన్నారు. స్టీల్‌ప్లాంట్ తన సొంత నిధులతో విస్తరణ పనులు చేపట్టి అదనపు ఉత్పత్తి చేసి అదనంగా వేలాదిమందికి ఉపాధి కల్పించిందన్నారు. ప్రభుత్వరంగం ఉంటే యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. కోటి సంతకాలు సేకరణ రాష్ట్ర వ్యాప్తింగా జరుగుతుందని, ఉద్యోగస్తులు, మేధావులు కూడా ఈ క్యాంపెయిన్‌లో పాల్గొనేందుకు వీలుగా ఈ డిజిటల్ క్యాంపెయిన్ ప్రారంభించామన్నారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్, 78వవార్డు కార్పొరేటర్, స్టీల్‌ప్లాంట్ గుర్తింపు యూనియన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ బి.గంగారావు, సోషల్‌మీడియా కో కన్వీనర్, ఎయు ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు ఎన్.అజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## ఆరోగ్య సమస్యతో మహిళ ఆత్మహత్య

మధురవాడ (విజయభాను న్యూస్) :ఆరోగ్య సమస్యలు తాళలేక మహిళా ఆత్మహత్య చేసుకున్న ఘటన మధురవాడ వాంబే కాలనిలో చోటు చేసుకుంది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం అలుపన నూకరత్నం (48 )తన చిన్న కుమారునితో కలిసి మధురవాడ వాంబే కాలొనీ బ్లాక్-ఆర్ 2 జిఎఫ్-6 లో నివాసముంటుంది బుధవారం మధ్యాహ్నం సుమారు 12 :30 గంటల సమయంలో ఇంటిలో చీరతో ఫ్యానుకి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది, విషయం గమనించిన స్థానికులు పోలీసులకు మరియు పెద్ద కుమారుడు మధుసూదన్ రెడ్డికి సమాచారం అందించారు. గత 5 సంవత్సరాలుగా అనేక ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతుందని తెలిపారు, మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కెజిఎచ్ కు తరలించి, మధుసూదన్ రెడ్డి ఇచ్చిన పిర్యాదు మేరకు పీఎంపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రవి కుమార్ తెలిపారు.



## సిఐటియు ఆధ్వర్యంలో

# కోటి సంతకాల సేకరణ

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు స్టీల్ ప్లాంట్ ను ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాన్ని మోడీ ప్రభుత్వం ఆపాలి సిఐటియు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ పిలుపు భాగంలో తగరపువలస లో సంతకాల సేకరణ కార్య క్రమాన్ని ప్రారంభించిన సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ ఎస్ ఎన్ మూర్తి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగం ప్రజల ఆస్తి ప్రజల కట్టిన పన్నులతో రైతుల భూముల పై నిర్మించినవి విశాఖ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నాడు 4890 కోట్లు ఇచ్చింది అరవై నాలుగు గ్రామాల ప్రజలు 16 వేల ఐదు వందల మంది రైతులు ఇరవై రెండు వేల ఎకరాల భూమిని త్యాగం చేశారనీ ప్లాంట్ సాధన పోరాటంలో 32 మంది యువకుల ప్రాణాలు అర్పించారని నేడు ప్లాంట్ విలువ సుమారు మూడు లక్షల కోట్లు ప్రత్యక్షంగా పరోక్షంగా లక్ష మందికి నేడు ఉపాధి కల్పిస్తున్నది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు 53 వేల కోట్ల రూపాయలు పనులు రూపంలో చెల్లిస్తున్నది కరోనా రోగు లకు ప్రాణవాయువు ఆక్సిజన్ ను అందించింది ఈ బంగారు బాతుని బిజెపి యొక్క సొంత ఆస్తి లాగా మోడీ ప్రభుత్వం అమ్మకానికి పెట్టింది ఈ అన్యాయంపై సంవత్సర కాలము నుండి పోరాటం జరుగు తున్నది కరోనా కాలంలో కూడా ప్రాణాలను పణంగా పెట్టి నిరాహార దీక్షలు కొనసాగించారు మోడీ ప్రభుత్వానికి ప్రజల కన్నా కార్పొరేట్ల పక్షానే నిలుస్తున్నది ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్య క్రమంలో సిఐటియు నాయ కులు రమా నర్సింగ్ రావు భాగ్య లక్ష్మి బాబాజీ అన్న భక్తుల నరసింహారావు ఎస్ అప్పల నాయుడు మొదలగు వారు పాల్గొన్నారు.

# పెట్టుబడిదారులకు వరాలివ్వడమే మోడీ దేశభక్తి




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : స్టీల్ ప్లాంట్ ప్రయివేటు పరం చేయవద్దని జీవీఎంసీ గాంధీ విగ్రహం నిరాహారదీక్షలు 307 రోజుకి చేరుకున్నాయి. నేటి ఈ దీక్షలో జివియంసి కాంట్రాక్టు యూనియన్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు పి. వెంకటరెడ్డి మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించరాదని ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసింది. మన జివిఎంసి కౌన్సిల్ కూడా ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. అయినా మోడీ ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్‌ను అమ్మాలనే నిర్ణయంతో ముందుకు పోతున్నది. ప్రైవేటీకరణకు అడ్వైజర్లను నియమించింది. ప్రభుత్వరంగ సంస్థలు ఉండబట్టే అసంఘటిత రంగ కార్మికుల్కెన భవన నిర్మాణ కార్మికులకు, ఆటో, ముఠా, తోపుడుబండ్లు, షాపింగ్‌మాల్స్ తదితర రంగాల్లోని కార్మికులకు ఉపాధి దొరుకుతుందని లేకపోతే విశాఖ నగరమే అభివృద్ధి అయ్యి ఉండేది కాదు అని అన్నారు. మోడీ ప్రభుత్వం ప్రైయివేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోనే వరకు పోరాటాలను కొనసాగిస్తామన్నారు. ఎంతటి నియంతల్కెన ప్రజా పోరాటాలకు దిగి రాక తప్పదన్నారు. మోడీ ప్రభుత్వం ఎంత వేగంగా ప్రైవేటీకరణ విధానాలు కొనసాగిస్తే దానికి రెట్టింపు వేగంతో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ రంగం అనేది ప్రజల అస్థిని దానిని కొందరి వ్యక్తులకు కట్టబెట్టడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్య దర్శి, ఎం.వి.ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ టి.నూక రాజు, కార్యదర్శి, యు.రాజు, ఉపాధ్యక్షులు, జె.నాయుడు, పి.అప్పలరాజు, ఎం.రత్నం, యుజిడి నాయకులు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన గళం




గొలుగొండ తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న దృశ్యం

గొలుగొండ (విజయభాను న్యూస్) : గొలుగొండ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2022ా2023 బడ్జెట్టును నిరశిస్తూ సిపిఎం మండల కార్యదర్శి పి.లక్ష్మణరావు ఆధ్వర్యంలో బుధవారం గొలుగొండ తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి.సత్తిబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిజెపి ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో ప్రజలపై తీవ్రమైన ఆర్దిక బారాన్ని మోపేందకు, ప్రభుత్వ పరిశ్రమలను ప్రైవేటీకరణ, కార్పొరేట్లకు రాయితీలకు ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ప్రజా ఆరోగ్యం, విద్యా, ఉపాధిలకు ప్రాధాన్యత లేదన్నారు. సిపిఎం పార్టీ సీనియర్ నాయుకులు సాపిరెడ్డి నారాయణ మూర్తి మాట్లాడుతూ ఈ బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకంకు, వ్యవసాయంకు గతం కంటే ఎక్కువగా నిదులు కేటాయింపులు తగ్గించారన్నారు. కనీసం పేద ప్రజలకు ఆహార భద్రతా లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అడిగర్ల రాజు, రామకృష్ణ, పండు, లక్ష్మణరావు, శివ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ప్రైవేటీకరణ వ్యతిరేక అందోళన




యానాం (విజయభాను న్యూస్): కేంద్ర పాలిత ప్రాంతమైన యానాం నియోజకవర్గంలో విద్యుత్ శాఖ సిబ్బంది ఆ శాఖ ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ బుధవారం సిబ్బంది అందోళన నిర్వహించారు పుదుచ్చేరి వ్యాప్తంగా విద్యుత్ శాఖలను ప్రైవేటీకరణ చేసే విధంగా ప్రభుత్వం చేపడుతున్న విధానాలను వ్యతిరేకంగా గత కొన్ని రోజులుగా దశలవారీగా పుదుచ్చేరి వ్యాప్తంగా సిబ్బంది నిర్వహిస్తున్న నిరసనలు, ఆందోళనలో భాగంగా కార్యాలయం వద్ద ప్రైవేటీకరణ ఖండిస్తూ నిరసనలు చేపట్టారు నిర్వహించారు ఈ కార్యక్రమం ప్రముఖ వ్యాపారి తోట రాజు విద్యుత్ శాఖ ఏఈ,రాఘవులు, జేఈ మూర్తితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్మాణపు పనులు

# వేగంగా పూర్తి చేయండి

### ఐటిడిఎ పీఓ రోణంకి గోపాల క్రిష్ణ



పాడేరు: (విజయభాను) : ఏజెన్సీలో నిర్మాణపు పనులు నిర్దిష్టమైన సమయానికి పూర్తి చేయాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాల క్రిష్ణ ఆదేశించారు. పనులు జాప్యం చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సూపరింటెండెంట్ ఇంజినీరింగ్ అధికారులు, ఎంపిడిఓలు,ఇఓపిఆర్డీలు,ఉపాధిహామీ ఏపీఓలతో బుధవారం ఆయన క్యాంప్ కార్యాలయం నుండి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణాలు పూర్తి చేసిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను తక్షణమే వినియోగంలోకి తీసుకుని రావాలని సూచించారు. అసంపూర్తిగా ఉన్నవాటిని త్వరత్వరగా పూర్తి చేయాలన్నారు. ఖాళీగా ఉన్న క్లాప్ మిత్రా పోస్టులు భర్తీ చేయాలని సూచించారు. ఇంటింటికి వెళ్లి వ్యర్థాలు సేకరించాలన్నారు.మరమ్మతులకు గురైన ట్రాక్టర్లను మరమ్మతులు చేపట్టి వినియోగం లోకి తీసుకుని రావాలన్నారు. కొత్త ట్రాక్టర్లు కావాలంటే డిఎల్ పి ఓ ద్వారా ప్రతిపాదనలు డిపిఓ కు పంపాలన్నారు. తాగు నీటి సమస్యను పరిష్కరించాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు.పాడేరు పెదబయలు, జి.మాడుగుల, చింతపల్లి మండలాల్లో లేబర్ మొబిలైజేషన్ పై దృష్టి పెట్టాలన్నారు. షెల్ఫ్ సిద్ధం చేసి ఉపాధి పనులు చేయాలన్నారు.వై ఎస్ ఆర్ జలకళలో బోర్లు నిర్మించాలని చెప్పారు. ఎల్ డబ్ల్యూ ఈ కింద 40 పనులు ,మిషన్ కనెక్ట్ పాడేరు లో మంజూరు చేసిన పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. అరకు నియోజకవర్గలో 6 రైతు భరోసా కేంద్రాలు పూర్తి చేసారని వాటిని వెంటనే అప్పగించి ప్రారంభించాలని సూచించారు. 46 హాట్ బజార్లు ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. గ్రామసచి వాలయాలు, అంగన్వాడీ భవన నిర్మాణాల పనులు వేగం పెంచాలన్నారు. గిరిజనులకు సేవాలం దించడమే అధికారుల లక్ష్యమని అన్నారు.ఈ సమావేశంలో గిరిజన సంక్షేమశాఖ ఎస్ ఈ ఎస్.శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ రవి కుమార్, పి.ఆర్.ఎస్ ఈ రవీంద్ర, డిపిఓ క్రిష్ణ కుమారి, డి.ఎల్.పిఓ పి ఎస్ కుమార్, డ్వామా పి.డి. సందీప్, ఎపిడి జె.గిరిబాబు,11 మండలాల ఎంపిడీవోలు, ఏఈఈలు, ఈఓపిఆర్ డి లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు టీడీపీ మండల బాడీ సమావేశం



పాడేరు (విజయభాను న్యూస్) : పాడేరు మండలం తెలుగుదేశం పార్టీ మండల బాడీ సమావేశం నేడు గురువారం మండలంలో గల కుమ్మరిపుట్టు గ్రామంలో జరుగు తుందని,పాడేరు నియోజకవర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఆ ప్రకటనలో ఆమె మాట్లాడుతూ ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం, మండల కమిటీ నూతన కార్యవర్గం ఏర్పాటు కొరకు చర్చించుకోవడం జరుగుతుందన్నారు. ఈ మండల బాడీ సమావేశానికి పాడేరు మండలంలో ఉన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,మాజీ, తాజా సర్పంచులు,ఎంపిటిసిలు, కార్యకర్తలు అందరూ ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని ఆమె కోరారు.ఈ సమావేశానికి ప్రతి ఒక్కరు మాస్కులు ధరించి కోవేట్ నిబంధనలు పాటిస్తూ హాజరుకావాల్సిందిగా ఆమె కోరారు.

## 7న సత్యదేవుని

# హుండీలు లెక్కింపు



అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో శ్రీ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీలను సిబ్బంది తో మాస్కులు,గ్లౌజులు,శానిటైజర్స్ ను వినియోగించి బౌదిక దూరం పాటించుచూ ది.07-02-2022 వ తేదీన ఉదయం గం.7-30 ని.లకు తెరచుటకు సదరు సొమ్మును బ్యాంకులో జమ చేయుటకు కార్యనిర్వహణాధికారి ఉత్తర్వులు మేరకు యావన్మంది భక్తులకు,గ్రామస్థులకు తెలియజేయడమైనది.

### వైజాగ్‌లో తమ హోమ్ ఇంటీరియర్స్ స్టూడియోను తెరిచిన హోమ్‌లేన్

విశాఖపట్నం : సమయానికి తగిన గృహ ఇంటీరియర్లను కోరుకునే భారతీయుల తొలి ప్రాధాన్యం అయిన హోమ్ లేన్ తమ ఎక్స్ పీరియన్స్ కేంద్రాన్ని వైజాగ్ లో తెరిచింది. భారత వ్యాప్తంగా టైర్ 2 మార్కెట్లలో విస్తరించాలనే కంపెనీ వ్యూహాత్మక ప్రణాళికలో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ లో ఈ స్టూడియో తెరిచారు. వైజాగ్ లో ఈ స్టూడియో 1745 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంటుంది. ఈ ఫార్మాట్ లో ఇది అతి పెద్దది. ఈ స్టూడియోలో వినియోగదారులు తొమ్మిది ఆహ్లాదకరమైన గృహ ఏర్పాట్లను స్థానిక డిజైన్ అంశాలను పరిగణనలోకి తీసుకుని చేశారు. హోమ్‌లేన్ సహ వ్యవస్థాపకుడు, సీఓఓ తనూజ్ చౌదరి మాట్లాడుతూ, సిటీ ఆఫ్ డెస్టినీ వైజాగ్ లో తమ పాదముద్రికలను విస్తరించడం పట్ల చాలా ఆనందంగా ఉన్నామని, మార్కెట్ అని నమ్ముతున్నామని చెప్పారు.

## ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్

# డా.కుంభా రవిబాబుకు వినతి



అరకులోయ (విజయభాను న్యూస్) : గిరిజన గురుకులం ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాలు జె ఏ సి కలిసి ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయ కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ ఉపాధ్యాయ సి. ఆర్టీ. మార్పు చేయాలని వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వ విద్యా సంస్థలలో లేని విధంగా గిరిజన గురుకులంలో మాత్రమే ఔట్ సోర్సింగ్ టీచర్స్ గా కొనసాగిస్తున్నారు.కేజీబివి మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ టీచర్స్ ని సి ఆర్ టీ మార్చినట్లు గిరిజన గురుకులం ఔట్ సోర్సింగ్ టీచర్స్ లను కూడా సి ఆర్ టీ గా మార్పు చేయాలని కోరారు. ప్రస్తుతం తాము ప్రభుత్వం విడుదల చేసినజిఓ లో గాని, ఏ కేటగిరీ లో గాని లేమని, మాకు ఏ ప్రాతిపదికన జీతాలు చెల్లిస్తున్నారో అయోమయంలో ఉన్నామన్నారు. ఔట్ సోర్సింగ్ టీచర్స్ కంటే ఔట్ సోర్సింగ్ నాన్ టీచింగ్ సిబ్బందికి జీతాలు పెంచి, మాకు అవమాన పరుస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారుదీని పై రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మనా? రవిబాబు సాను కులాంగా స్పందిస్తూ.. ఇది సుధీర్ఘ మైన సమస్య దీని పై టీ డ బ ల్యూ ప్రిన్సిపాల్ సెక్రెటరీ కాంతిలాల్ దండే తో అలాగే గిరిజన గురుకుల కార్యదర్శి వారి దృష్టికి మీ సమస్య పరిష్కారం కోసం తెలియ పరస్తానన్నారు. మరల మీ సమస్య పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి, కాస్త ఆలస్యమైనప్పటికి ఖచ్చితంగా మీకు న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమం లో ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయలు తదితరులు పాల్గొన్నారు.

### కరాటే ఛాంపియన్ షిప్ పోటీలకు న్యాయ నిర్ణేత గా భీమిలి కి చెందిన కరాటే మాస్టర్ ముగడ వెంకట రమణ యాదవ్ ఎంపిక



భీమునిపట్నం (విజయభాను న్యూస్) :: ఈనెల పదవ తేదీ నుంచి పదమూడవ తేదీ వరకు విశాఖ స్వర్ణ భారతీ ఇండోర్ స్టేడియంలో జరిగే ఒకటో ఆసియన్ ఓపెన్ కరాటే చాపియన్ షిప్ పోటీలకు న్యాయ నిర్ణేతల బృందం సభ్యుడుగా భీమిలి లో ఉన్న షాడో షోటో కాన్ కరాటే అసోసియేషన్ చీఫ్ కోచ్ ముగడ వెంకట రమణ యాదవ్ ఎంపికయ్యారు.విశాఖ కు చెందిన నిజి షొటో కాన్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా, నాయుడు సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు.

# ప్రభుత్వ సంస్థలు అమ్మకాలు ఆపాలి

### కోటి సంతకాల సేకరణలో సంతకం పెడుతున్నా సురేష్ కుమార్



పాడేరు (విజయభాను న్యూస్) : విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు స్టీల్ ప్లాంట్ తో పాటు ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాన్ని మోడీ ప్రభుత్వం ఆపాలని విశాఖ కార్మిక ప్రజా సంఘాల జేఏసీ కోటి సంతకాల సేకరణ చేసింది ఇందులో భాగంగా తెలుగుదేశం పార్టీ తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కోడా, వెంకట సురేష్ కుమార్ బుధవారం కోటి సంతకాల సేకరణ కు మద్దతుగా సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగం ప్రజల ఆస్తి. ప్రజల కట్టిన పన్నులతో, రైతుల భూముల తో నిర్మించివి, విశాఖ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నాడు 4,890 కోట్లు ఇచ్చింది. అయితే 64 గ్రామాల ప్రజలు 16 వేల 500 మంది రైతులు 22 వేల ఎకరాల భూమిని త్యాగం చేశారన్నారు. ఈ స్టీల్ ప్లాంట్ సాధన పోరాటంలో 32 మంది యువకులు ప్రాణాలు ధారపోసారు అన్నారు. ఈనాడు ఈ స్టీల్ ప్లాంట్ విలువ సుమారు మూడు లక్షల కోట్లు ఉంటుందని ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు53, వేల కోట్ల రూపాయలు పన్నులు డేవిడెంట్ల ల రూపంలో చెల్లించి ఉందన్నారు. కరోనా కష్టకాలంలో రోగులకు ప్రాణవాయువు ఆక్సిజన్ అందించిందని ఈ ప్లాంట్ ను బీజేపీ తన సొంత ఆస్తి లాగా అమ్మకానికి పెట్టడం సమంజసం కాదని ఆయన మండిపడ్డారు. ఈ స్టీల్ ప్లాంట్ లో ఇతర ఇతర ప్రాంతాల నుంచే కాకుండా మన్యం వాసులు కూడా ఎక్కువమందే ఉద్యోగాలు చేస్తూ జీవనం సాగిస్తున్నారని ఈ స్టీల్ ప్లాంట్ అమ్మకానికో లేదా ప్రైవేటీకరణ చేశానో, లక్షలాది వాసులకు ఉపాధి కోల్పోయే అవకాశం ఉందన్నారు. ఈ కోటి సంతకాల సేకరణ మంచి నిర్ణయమని, స్టీల్ ప్లాంట్ అమ్మకానికి వ్యతిరేకమైన కార్యక్రమాలు ఏ ఒక్కటి నిర్వహించిన తన వంతు పూర్తిగా మద్దతు ఉంటుందని ఆయన అన్నారు.

# రూ.2కోట్లతో కొత్తగా ఉపాధి పనులు



మాకవరపాలెం (విజయభాను న్యూస్) : మండలంలోని తూటిపాల సచివాలయ పరిధి గ్రామాల్లో రూ.2కోట్లతో ఉపాధి పనులు చేపడతామని ఏపిఒ వరలక్ష్మీ తెలిపారు. ఈ ఏడాది కొత్తగా చేపట్టనున్న ఉపాధి పనులపై గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరికి ఉపాధి పనులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జాబ్ కార్డుదారులంతా ఈ పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయా గ్రామాల సర్పంచ్ సర్పంచ్‌లు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# కొండకు గాట్లు.. ప్రభుత్వానికి తూట్లు - అంతరించుకుపోతున్న పర్యావరణం

**- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం - ప్రభుత్వానికి భారీగా గండి - పెదముషిడివాడ కేంద్రంగా గ్రావెల్ దందా**



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం పెదముషిడివాడ పంచాయితీ పరిధిలో గ్రావెల్ మాఫియా పెచ్చిమీరిపోతుంది..ఇక్కడ గ్రావెల్ కు అధిక డిమాండ్ ఉండటముతో గ్రావెల్ దొంగలుపెచ్చిమీరిపోతున్నారు. కొండలు,గుట్టలు, చెరవులు కుల్లగొట్టి లక్షలాదిరూపాయాలు సంపాదిస్తున్నారు.ఇక్కడ ఇంత తతంగము జరుగుతున్న రెవిన్యూ యంత్రంగము మరియు మైన్స్ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు అని విమర్శలు వినిపిస్తున్నాయి.స్దానిక శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ ఇటీవలే జరిగిన ఒకరివ్యూ మీటింగ్ లోపెదముషిడివాడ పంచాయితీలో గ్రావెల్ మాఫియాకు తెరలేపితే సహించేదిలేదు అని హెచ్చరించిన సంగతి అందరికీ తెలిసిందే.

కాని పెదముషిడివాడ పంచాయితీలో ఎమ్మెల్యే మాటలును బేఖాతర్ చేస్తూ ఇక్కడ కొంతమంది ఒకగ్రూపుగా ఏర్పాడి ఈగ్రావెల్ మాఫియాకు తెరలేపారు. చెరవులును కొల్లగొడుతున్న ఒక నల్లదీరుడు అధికారులు నాచేతిలో మనిషిలు అని గర్వంగా చెప్పడం గమనర్హం.. తిలాపాపం తలోపిడికెడు అనే చందగా ఇక్కడ కొనసాగుతుంది అని పలువురు విమర్శిస్తున్నారు. కొంతమంది రాజకీయ నాయకుల మంచితనాన్ని అసరాగా తీసీకోని ఇక్కడ గ్రావెల్ మాఫియాకు తెరతీసారుఅనే విమర్శిలు గుప్పుమంటున్నాయి,

ఎటువంటి అనుమతులు లేకుండా అనాదికారికంగా కొండలును,చెరవులును కొల్లగొడుతూ ప్రభుత్వానికి తూట్లు పొడుస్తున్నారు.దీనివలన ప్రభుత్వ అదాయానికి బారీగా గండిపడుతుంది అని పలువురు అంటున్నారు.ఇప్పటికైనా రెవిన్యూ మరియు మైన్స్ అదికార్లు స్పందించి రాత్రివేళల్లో జరిగుతున్న ఈగ్రావెల్ మాఫియాకు అడ్డుకట్టవేస్తారో లేక నల్లసురుడు ఇస్తున్న కాసులుకు కక్కుర్తిపడివారికి కొమ్ముకాస్తారో వేచిచూడల్సిందే.

# పెందుర్తిని విశాఖ జిల్లాలోనే కొనసాగించాలి

## అత్యవసర సమావేశంలో ఎంపీపీ పైలా



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పరవాడ ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు అధ్యక్షతన మండల పరిషత్తు అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వం పెందుర్తి నియోజకవర్గాన్ని అనకాపల్లి జిల్లాలో కాకుండా, విశాఖపట్నం జిల్లా లొనే కొనసాగించాలని పరవాడ మండలం మరియు పెందుర్తి నియోజకవర్గాన్ని విశాఖపట్నం జిల్లా లొనే కొనసాగించాలని పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు తీర్మానం ప్రవేశ పెట్టగా మండల ప్రజా పరిషత్ సభ్యులు అందరూ వారి యొక్క ఆమోదాన్ని హర్షధ్వానాలు తో సదరు తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. కావున ఈ తీర్మాన కాపీ ను స్థానిక పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్ ద్వారా విశాఖపట్నం జిల్లా కలెక్టర్ కి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి కి పంపడం జరుగుతుంది అన్నారు. కావున పరవాడ మండల ప్రజల ఆకాంక్ష మేరకు పెందుర్తి నియోజకవర్గ ప్రజల మనోభీష్టానికీ అనుకూలంగా పెందుర్తి నియోజకవర్గాన్ని విశాఖ జిల్లా లో కొనసాగించాలని పరవాడ మండలంలో గల అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ఎంపీటీసీ లు, సర్పంచులు కోరుచున్నందున రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ఈ విషయం పై పునరాలోచించాలని పెందుర్తి నియోజకవర్గం ను విశాఖ జిల్లా లొనే కొనసాగించాలని పరవాడ మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం ఏకగ్రీవంగా కొరడమైనది.

ఈ కార్యక్రమంలో పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు ,రాష్ట్ర సి.ఈ. సి సభ్యులు పైల శ్రీనివాసరావు, పరవాడ వైస్ ఎంపీపీ లు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, పరవాడ ఎంపీడీఓ హేమ సుందరరావు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు ,మాజీ అర్ ఇసియస్ చైర్మన్ చల్ల కనకరావు, వెన్నలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, పి. బోనంగి సర్పంచ్ బండారు కల్పన రాజ్ శేఖర్, కలపాక సర్పంచ్ బోండా కనకరావు, తిక్కవాన్నిపాలెం సర్పంచ్ చేపల మసేను, రావాడ సర్పంచ్ మోటారు సన్యాసినాయుడు, ముత్యాలమ్మపాలెం ఎంపీటీసీ ఆర్జిల్లి దేవి రవి, కో ఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న, వాడచీపురిపల్లి ఎంపీటీసీ గెడ్డం పుష్ప చందరరావు, కలపాక ఎంపీటీసీ సప్ప ప్రభ సన్యాసిరావు, తానం ఎంపీటీసీ రొంగలి సునీత గోపాలకృష్ణ, వెన్నెల పాలెం ఉప సర్పంచ్ వెన్నెల సన్యాసిరావు, మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు చిన్నారావు, పరవాడ మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కోన రామారావు, పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు, వై.సి.పి నాయకులు కుంద్రపు తాతాజి, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో విద్యకు తీవ్ర అన్యాయం

**- కేంద్ర విశ్వవిద్యాలయంకు 50కోట్ల, ప్రొఫెసర్ ల జీతాలకు కూడా సరిపోవు**
**-సెంట్రల్ యూనివర్సిటీకి నూతన భవనాలు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయాలిలి**
**-ఎస్‌కె యూనివర్సిటీలో నిరసన తెలిపిన ఏఐఎస్ఎఫ్ నాయకులు**




అన్నవరం (విజయభాను న్యూస్) : కేంద్ర పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో నిన్నటి రోజున కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించిన బడ్జెట్ లో విద్యకు తీవ్ర అన్యాయం జరిగిందిని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ప్రధాన గేటు ముందు బడ్జెట్ పత్రాలు కాల్చి నిరసన కార్యక్రమం చేయడం జరిగింది... ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి జిల్లా ఉపాధ్యక్షులు కుల్లాయస్వామి మాట్లాడుతూ విభజన చట్టంలో జిల్లాకు ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీ నిర్మాణానికి బడ్జెట్లో 50 కోట్లు కేటాయించడం అక్కడ పనిచేస్తున్న ప్రొఫెసర్ల జీతాలు కూడా సరిపోవని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు, సెంట్రల్ యూనివర్సిటీ నిర్మాణం చేపట్టాలంటే అప్పటిలో దాదాపు 1500 కోట్లతో కొటేషన్ కూడా వేయడం జరిగిందన్నారు. రాష్ట్రాలకు దేశాలకు విద్యార్థులను అందిస్తున్న సెంట్రల్ యూనివర్సిటీకి తక్షణమే నిధులు కేటాయించి నూతన భవన నిర్మాణాలు చేపట్టి విద్యార్థి సమస్యలను తీర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం 11 జాతీయ విద్యా సంస్థలను రాష్ట్రంలో నెలకొల్పడం జరిగిందిన్నారు.ఒక్క జాతీయ విద్యా సంస్థకి బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం దుర్మార్గంన్నారు.దేశ స్థూల జాతీయోత్పత్తి లో 6 శాతం నిధులు విద్యకు కేటాయించాలని కొఠారి కమిషన్ చెప్పిన నేడు బడ్జెట్ లో 3.2% మాత్రమే కేటాయించడం జరిగిందిని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన మోడీ నేడు బడ్జెట్ లో రాబోయే ఐదు సంవత్సరాలలో 60 లక్షల ఉద్యోగాలు కోసం కృషి చేస్తామని చెప్పడం దేశ యువతను,నిరుద్యోగులను మోసం చేయడమే లక్ష్యంగా పని పెట్టుకున్నారు. ఉన్న యూనివర్సిటీలకు దిక్కు లేకపోతే కొత్తగా డిజిటల్ యూని వర్సిటీ ఏర్పాటు చేస్తామని చెప్పడం హాస్యా స్పదమన్నారు. పరిశోధనలు చేస్తున్న విద్యార్థుల ఫెలోషిప్ ల గురించి ఏమాత్రం ప్రస్తావన లేదు తెలిపారు.. కేంద్ర ప్రభుత్వం స్పందించి విద్యకు పెద్దపీట వేయాలని, అదేవిధంగా అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీకి నిధులు కేటాయించి తత్వరగా నూతన భవన నిర్మాణాలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుట్టామని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు వేణు నవీన్ నాయకులు లోకేష్ రెడ్డి సాయి శేఖర్ శేషు శివ ప్రసాద్ బాలకృష్ణ ఉపేంద్ర దివాకర్ లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

# కాఫీ ధర పెంచినందుకు జీసీసీ చైర్‌పర్సన్ స్వాతీ రాణికి కృతజ్ఞతలు తెలిపిన గిరిజనులు



**గిరిజనులతో ముచ్చటిస్తున్న జీసీసీ చైర్‌పర్సన్ స్వాతీరాణి**

అనంతగిరి (విజయభాను న్యూస్) : అనంతగిరి మండలంలో జిసిసి చైర్ పర్సన్ డాక్టర్ స్వాతిరాణి పాడేరు ప్రైవేట్ కార్యక్రమంనకు వెళ్లి వస్తుండగా మార్గమధ్యంలో భీసుపురం వద్ద గిరజన మహిళలతో ముచ్చటించడం జరిగింది . కాఫీ ధర పెంచినందుకుగాను ఆమెకు గిరిజన మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంల ఆమెతోపాటు వైసిపి నాయకులు గణేష్, ప్రజలు పాల్గొన్నారు.





**27వవార్డు దొండపర్తి రామాలయం వద్ద ఎమ్మెల్యే వాసుపల్లి గారి పుట్టినరోజు సందర్భంగా కేక్, పేదలకు చీరలు పంపిణీ చేసిన వార్డ్ ప్రెసిడెంట్ నీలాపు సర్వేశ్వర రెడ్డి, స్టేట్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ హాజరయ్యారు.**

# సర్పంచ్ విమలానాయుడుపై ప్రశంసలు



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : మండల కేంద్రమైన అచ్యుతాపురం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు కుర్చోవడానికి ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేయడంపై సర్పంచ్ కూంద్రపు విమలానాయుడుపై మండలంలో ఆయా ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## మహిళా జూనియర్ వసతి గృహంలో ప్రహరీ గోడ నిర్మంచాలి : ఎస్.ఏప్ ఐ. డిమాండ్

అరకులోయ (విజయభాను న్యూస్) అరకు వేలి ప్రభుత్వ జూనియర్ కళాశాల మహిళ వసతి గృహంలో ప్రహరీ గోడ నిర్మించాలని,ఎస్ఎఫ్ఐ, డిమాండ్ జూనియర్ కళాశాలలో బాలికలు సుమారు 300పైగా వసతి గృహంలో నివాసం ఉంటున్నారు బాలికలకు రక్షణగా ప్రహరీగోడ లేకపోవడం తో రాత్రిపూట తీవ్రంగా భయాందోళన చెందుతున్నారు గతంలో చాలాసార్లు ప్రభుత్వ అధికారులకు తెలియజేయడం జరిగింది ఈ వసతి గృహంలో సాయంత్రం పూట మందు గూండాలు రాయిలు విసరడం బయటనుంచి వసతి గృహం గోడలకు రాయి విసరడం కిటికీలు తలుపులు కొట్టడం జరుగుతుంది విద్యార్థినిలు భయపడుతూ రాత్రిపూట ఏమి చేయాలో అర్థం కావడంలేదు.

# రాష్ట్రంలో గల 5వ షెడ్యూల్ ప్రాంతంలో 5-ఐటీడీఏ లా ప్రాతిపదికన 5-జిల్లాలుగా ప్రకటించాలి




అనంతగిరి (విజయభాను న్యూస్) : షెడ్యూల్ ప్రాంతం లో ఉన్నా ఆదివాసీ గ్రామాలను నూతనంగా ఏర్పడే ఆదివాసీ జిల్లాలో చేర్చాలి.5వ షెడ్యూల్ ప్రాంత గ్రామాలను గాని పంచాయితాలను గాని, మండలాలను గాని నూతనంగా ఏర్పడే నాన్ షెడ్యూల్ జిల్లాల్లో చేర్చరాదు. పాడేరు ఐటీడీఏ పరిధిలో నూతనంగా ఏర్పడే జిల్లాను ఆదివాసీ ముద్దుబిడ్డ మర్రి కామయ్య పేరు పెట్టాలి ఎస్.మాణిక్యం, రాష్ట్ర అధ్యక్షులు, ఎల్‌బి. కామేశ్వరావు, రాష్ట్రముఖ్యకార్యాదర్శి కిల్లో భీమరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు. దండకారణ్య ఉద్యోగ సమితి

ఆంధ్రపరదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం పేరిట నూతనంగా ఏర్పాటు చేయనున్న జిల్లాల పునర్వాప్తికరణలో భాగంగా రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్నా 5-ఐటీడీఏలా ప్రాతిపదికనే నూతన ఆదివాసీ జిల్లాలు ఏర్పాటు చేసి ఆదివాసులకు నిజమైన పరిపాలన సౌలభ్యం అందించాలని దండకారణ్య ఉద్యోగ సమితి ప్రభుత్వాన్ని కోరింది. 5-ఐటీడీఏ లా పరిధిలో గల అరకు పార్లమెంటు ప్రాంతాన్ని కేవలం రెండు జిల్లా కేంద్రాలుగా ప్రకటించడం సరైనది కాదని, దీని వలన ఈ ప్రాంత ఆదివాసులు పరిపాలన సౌలభ్యం నుండి దూరమైపోయే ప్రమాదముందని దండకారణ్య ఉద్యోగ సమితి అభిప్రాయపడింది. కనుక గత ప్రభుత్వాలా పెద్దలు, ఏ ఆదివాసుల పరిపాలన సౌలభ్యం ఆశించి రాష్ట్ర వ్యాప్తంగా 5-ఐటీడీఏలను ఏర్పాటు చేసిందో ఆ విదానాన్ని యాదావీధిగా కొనసాగించేలా ఆదివాసీ ప్రాంతాన్ని 5-జిల్లాలుగా ప్రకటించాలి సమితి ప్రభుత్వాన్ని చూసించింది,

రాష్ట్రాల బౌగోలిక సరిహద్దుల విభజనల సమయంలో నాడు జరిగిన పొరబాటు వలన 5వ షెడ్యూల్ ల్లో ఉండవలసిన వందలాది ఆదివాసీ గ్రామాలు నాన్ షెడ్యూల్ ప్రాంతాల్లో ఉండిపోవడం వలన ఆ గ్రామాల ఆదివాసీ బిడ్డలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు, కనుక నాన్ షెడ్యూల్ ఏరియాలో ఉండిపోయిన ఆదివాసీ ప్రాంతాలను నూతనంగా ఏర్పడే ఆదివాసీ జిల్లాల్లో చేర్పించి

ఆ ఆదివాసీ బిడ్డలను న్యాయం చేయాలని సమితి ప్రభుత్వాన్ని కొరింది. అంతేకాకుండా అనంతగిరి మండలంలో మొదట షెడ్యూల్ ఏరియాలో %చీ=% పురం, భీంపోలు, గుమ్మకోట, గరుగుబిల్లి, రొంపల్లి అను 5-పంచాయితీలను కొంతమంది దుర్మార్గుల రాజకీయ నాయకుల చేతిలో అన్యాయానికి గురై నాన్ షెడ్యూల్ జాబితాలో పోయింది. ప్రస్తుతం ఆ ప్రాంత భూబగమంతా ఆదివాసేతరుల చేతుల్లో పోయింది,


అక్కడున్న ఆదివాసులను ఆ భూములకు కాపలా దారులుగా మర్చివేశారని, ఇది చాలా దారుణమని డీఈవో రాష్ట్ర అధ్యక్షులు మాణిక్యం ఆవేదన వ్యక్తం చేసారు,

ఈ సందర్భంగా డీఈవో రాష్ట్ర ముఖ్య కార్యదర్శి %ూదీ% కామేశ్వరావు మాట్లాడుతూ ఆదివాసీ హక్కులు, చట్టాలు సక్రంగా అమలుకావలంటే షెడ్యూల్ ప్రాంతం నూతంగా ఏర్పడే నాన్ షెడ్యూల్ జిల్లాల్లో కలపకూడదు, నాన్ షెడ్యూల్ ప్రాంతం షెడ్యూల్ ప్రాంత జిల్లాల్లో చేర్చాకూడదని ప్రభుత్వాన్ని చూసిస్తూ, ప్రస్తుతం విభజించే జిల్లాల బౌగోలిక సరిహద్దుల సమయంలో ఎలాంటి పొరబాటు జరగకుండా 5వ షెడ్యూల్ ల్లో ఏ చిన్న గ్రామాన్ని కూడ నూతన నాన్ షెడ్యూల్ జిల్లాలాలో చేర్చకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వానికి కొరారు. ఈ సందర్భంగా భీమరాజు కిల్లో మాట్లాడుతూ పాడేరు ఐటీడీఏ కేంద్రంగా నూతంగా ఏర్పడే జిల్లాకు స్వతంత్ర సమారోయోధుడు, అసలైన ఆదివాసీ బిడ్డా మర్రికామయ్య పేరునే పెట్టాలని ప్రభుత్వాన్ని సూచించారు. స్వతంత్ర పోరాట సమయంలో ఆదివాసీ ప్రాంతంలో జామిందారుల పేరిట చోచ్చుకు వస్తున్నా బ్రిటిష్ పాలకులను తన సామాజిక వర్గంతో ఎదిరించి పోరాడిన వీరుడు మర్రికామాయ్యని,ఏ ఇతర నాయకులను ఆయన అనుసరించలేదని, ఈ ప్రాంతం నాదని, నువ్వెవడవని బ్రిటిష్ వాడిని ఎదిరించిన ఆయన ధైర్యాసాహసాలు ఎనలేనిదని ఆయన ఈ ప్రాంతవాసి అవ్వడం ఆదివాసీ సామాజిక వర్గానికి గర్వకారణమని ఆయన పేరును పాడేరు-ఐటీడీఏ పరిధిలో ఏర్పడే జిల్లాకు పెట్టడం ఎంతో సమూచితంగా ఉంటుందని ప్రభుత్వాన్ని సూచించారు,

# రాష్ట్ర అభివృద్ధే సీఎం జగనన్న లక్ష్యం

## - జిల్లాల విభజన వలన యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయి - నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి






విశాఖపట్నం (విజయభాను న్యూస్) :- రాష్ట్ర అభివృద్ధే సీఎం జగనన్న లక్ష్యమని విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. బుధవారము ఆమె నూతన జిల్లాల విభజన చేసిన సందర్భంగా మద్దతుగా ఆర్కే బీచ్ లో పాండురంగాపురం నుండి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు సుమారు 3 వేల మంది కార్యకర్తలతో కేరళ డబ్బులు, పులి వేసాలు, కోలాటము, తీన్మార్, కోబ్రా డాన్స్ , భారీ స్థాయిలో మందుగుండు



సామాగ్రితో ఒక పండుగ వాతావరణం వలే నగర మేయర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ భారీ ర్యాలీ లో రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యలు కొన్ని దశాబ్దాలుగా అలాగే ఉన్నాయని పెద్ద జిల్లాల గా ఉన్నందున వాటి సమస్యలను తీర్చడం కష్టమని భావించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాలను 26 జిల్లాలుగా విభజించారు.

ఈ సందర్భంగా రాష్ట్రమంతటా హర్షధ్వానాలు వినిపిస్తున్నాయని ప్రతి పార్లమెంటు నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా ప్రకటించడం, రాజకీయాలకు అతీతంగా కృష్ణాజిల్లాకు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు పేరు పెట్టడం హర్షణీయమన్నారు . చిన్న జిల్లాల వలన యువతకు మంచి ఉపాధి, ఉద్యోగాలు వస్తాయని మేయర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎం ఎల్ సీ లు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, వరుదు కల్యాణి, అనకాపల్లి శాసనసభ్యులు గుడివాడ అమర్నాథ్, వి ఎం ఆర్ డి ఎ చైర్ పర్సన్ అక్రమాన్ని విజయనిర్మల, జడ్పిటిసి చైర్పర్సన్ సుభద్ర, డిప్యూటీ మేయర్లు జి. శ్రీధర్ కట్టమూరు సతీష్, స్మార్ట్ సిటీ కార్పొరేషన్ చైర్మన్ జి. వి.రావు, నగరాల కార్పొరేషన్ చైర్పర్సన్ పిల్లి సుజాత, ఆంధ్రప్రదేశ్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ, గ్రంథాలయ చైర్ పర్సన్ కొండ రమాదేవి, ఏపీ మత్స్యశాఖ కార్పొరేషన్ చైర్ పర్సన్ కోలా గురువులు, వైయస్సార్సీపి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస రావు, వైయస్సార్సీపి పలువురు కార్పొరేటర్లు, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ మొల్లి అప్పారావు గాజువాక వైయస్ఆర్సిపి ఇన్చార్జ్ తిప్పల దేవానంద్ రెడ్డి, ఏపీ పోలీస్ హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ పీతల గోవింద్, ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ మహమ్మద్ సాదిక్ వైఎస్ఆర్ సీపీ మహిళా సీనియర్ నాయకులు పేడాడ రమణికుమారి, వైయస్ఆర్సిపి సీనియర్ నాయకులు రొంగలి జగన్నాథం ఇతర వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సహచార పార్లమెంట్ సభ్యులకు స్ట్రాబెర్రీలను అందజేసిన ఎంపీ మాధవి



కొయ్యూరు (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక ప్రాంతమైన విశాఖ మన్యం ప్రాంతమైన ఆంధ్ర కాశ్మీర్‌గా పిలవబడే చింతపల్లి మండలం లంబసింగిలో పండిన స్ట్రాబెర్రీ పండ్లను బుధవారం న్యూఢిల్లీ భారత పార్లమెంట్ సెంట్రల్ హాల్లో సహచార పార్లమెంట్ సభ్యులకు అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి అందజేశారు.

## వాసుపల్లి. గణేష్ కుమార్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సంస్థ



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి. గణేష్ కుమార్ పుట్టినరోజు వేడుకలు సందర్భంగా సర్వ మత ప్రార్థనలు. శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సంస్థ వారు ఘనంగా నిర్వహించారు. గణేష్ కుమార్ పుట్టినరోజు వేడుక లు సందర్భంగా, సంస్థ వారు వివిధ సేవా కార్యక్రమాలను చేపట్టారు. మొదటగా వృద్ధులకు, పేదవారికి వస్త్రాల పంపిణి, పేద ప్రజలకు కాయగూరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సంస్థ వారు నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి రోజు కూడా ప్రజలకు సేవ చేయడానికి నాకు కొత్త అజెండా ఉంటుంది. ప్రజలకు ఏ కష్టం పరిష్కరించడానికి నేనెప్పుడూ ముందు ఉంటాను, ఈ సందర్భంగా వివేకానంద సంస్థ వారు చేస్తున్న సేవా కార్యక్రమా లను వారు కొనియాడారు, ఇక ముందు ముందు చాలా మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు వెళ్లాలని ఆయన కోరుకుంటున్నానని , ఈ సంస్థ నాకు ఒక ఆలయం లాంటిదని , ఇక్కడ చాలా మంది మాతృమూర్తుల కు, సంస్థ వారు ఆశ్రయం కల్పిస్తూ వారి బాగోగులు చూస్తున్నారని , సంస్థ వారు నిర్వహిస్తున్న నిర్విరామ సేవలను ఆయన కొనియాడారు .ఈ కార్యక్రమాల్లో కనకమహాలక్ష్మి దేవస్థానం చైర్మన్ కొల్లి. సింహాచలం, సర్వమత ప్రార్థనలు జరిగాయి. కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ రవీంద్ర పాల్గొన్నారు.పుట్టినరోజు సందర్భంగా వివేకానంద సంస్థ వారు హిందూ ముస్లిం, మైనార్టీ ప్రజల గణేష్ కుమార్‌ని సత్కరించడం జరిగింది. మతాల సారాంశం ఒక్కటే ప్రజలకు సేవ చేస్తే, భగవంతునికి సేవ చేసినట్లే. ఈ కార్యక్రమంలో వివేకానంద సంస్థ సభ్యులు మరియు మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## కొట్టగుల్లి వెంకటేశ్వరరావు పార్థివ దేహాన్ని పూలమాల వేసి ఘన నివాళులర్పించిన అరకు నియోజకవర్గ ఇంఛార్జి మాజీ మంత్రి వర్యులు కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు (విజయభాను న్యూస్) : పాడేరు మండలం పాడేరు పంచాయితీ లోచెలిపుట్ గ్రామనికి చెందిన కొట్టగుల్లి సింహాచలం నాయుడు తండ్రి అయిన కొట్టగుళ్ళి వెంకటేశ్వర రావు బుధవారం స్వర్గస్తులైనారు విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇంఛార్జి మాజీ మంత్రి వర్యులు కిడారి శ్రావణ్ కుమార్ చలిపుట్ గ్రామానికి చేరుకుని కొట్టగుల్లి వెంకటేశ్వరరావు పార్థివ దేహాన్ని పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన అనంతరం...

మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి అరకు నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు పలసి శశి భూషణ్ నాయుడు,దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, టిఎన్ ఎస్ఎఫ్ అరకు పార్లమెంట్ అద్యక్షులు తామర్ల సత్యనారాయణ, అరకు పార్లమెంట్ ఐటిడిపి అద్యక్షులు కూడా వెంకటరావు, మాజీ జెడ్పీటీసీ సాగర సుబ్బారావు,ఐటీడీపీ అరకు నియోజకవర్గ కో కన్వీనర్ శివ సాగర్, టీడిపి నాయకులు తాంగుల మహేష్,త్రినాథ్,కిల్లో ప్రసాద్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## సాధన చేస్తే ఇంగ్లీష్ బాష కష్టమేమి కాదు



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : సాధన చేస్తే ఇంగ్లీష్ బాష నేర్చుకోవడం కష్టమేమి కాదని హనూస్ అకాడమీ ఆఫ్ ఇంగ్లీష్ డైరెక్టర్ గంగవరపు హనుమంతరావు అన్నారు. బుధవారం స్థానిక కైట్స్ కాలేజ్ విద్యార్థులుకు ఇంగ్లీష్ బాష పై అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా హనుమంత రావు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి లో ఇంగ్లీష్ బాష కి ఎనలేని ప్రాధాన్యం ఉన్నందున మాతృ బాష తో పాటు ఇంగ్లీష్ కూడా నేర్చుకోవా లన్నారు. పద జాలం, వ్యాకరణం పై సాధన చేయా లన్నారు. ఈ కార్యక్రమం లో...

కళాశాల కరెస్పాం డెంట్ రెడ్డి చిరంజీవి ,డిగ్రీ ప్రిన్సిపాల్ అప్పలనాయుడు ,కైట్స్ విద్యావిహార్ స్కూల్ కరెస్పాండెంట్ గణేష్,డైరెక్టర్స్ సన్యాసి రావు, శంకర్, ప్రసాద్, నాగేశ్వరరావు, కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన




రాస్తారోకో చేస్తున్న దృశ్యం

కొయ్యూరు(విజయభాను న్యూస్) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు వ్యతిరేకంగా బుధవారం కొయ్యూరులో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సరుమూర్తి సూరిబాబు మాట్లాడుతూ ప్రత్యేక హోదా ఇస్తామని బిజెపి ప్రభుత్వం వాగ్దానం చేసిందన్నారు. అయినా ఇవ్వలేదన్నారు. విశాఖ రైల్వే జోన్ కానీ వెనుకబడిన జిల్లాల అభివృద్ధి నిధులు గాని, గిరిజన ప్రాంతానికి నిధులు కేటాయించడంలో ఉపాధి హామీ నిధుల్లో కూడా కొత విధించిందన్నారు. గిరిజన ప్రాంతానికి బడ్జెట్‌లో మొండి చేయి చూపిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు అన్ని ప్రైవేటీకరణ అనుకూలంగా బడ్జెట్ ఉందన్నారు. కార్పొరేట్ సంస్థలకు పనులు తగ్గించి పేదలకు పన్నులు పెంచారని దుయ్యబట్టారు. అన్నం పెట్టె రైతన్నకు కూడా ఈ బడ్జెట్లో బిజెపి ప్రభుత్వం ద్రోహం చేసిందన్నారు. ఈ బడ్జెట్ కార్మిక కర్షక ఉద్యోగ, ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వై.అప్పలనాయుడు, గిరిజన సంఘం నాయకులు కుప్పా నాగేశ్వరావు, ఎం.కృష్ణ, జర్సింగి మల్లేష్, గుంజ గడ్డం నానిబాబు, ఆదినారాయణ, కోటేశ్వరరావు, రాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## హాల్ మార్క్‌ను వ్యతిరేకిస్తూ స్వర్ణకారులు నిరసన



వి.మాడుగుల (విజయభాను న్యూస్) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హాల్ మార్కింగ్ బంగారపు వస్తువుల అమ్మకం నిబంధనను వ్యతిరేకిస్తూ బుధవారం మాడుగుల శ్రీ మోదకా మాక్షి స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. హాల్ మార్క్ విధానం అమలు చేస్తే చాలా స్వర్ణకార కుటుంబాలు రోడ్డున పడతాయని, చేతి వృత్తి దారులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షుడు పెద్దపల్లి రామచంద్రరావు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఏయూ రిజిస్ట్రార్‌గా ఆచార్య క్రిష్ణమోహన్ బాధ్యతల స్వీకరణ



ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా ఆచార్య వి.క్రిష్ణమోహన్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం ఉదయం ఆయన బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆచార్య వి.క్రిష్ణమోహన్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, రెక్టార్ ఆచార్య కె.సమత,, ఆచార్య టి.షారోన్ రాజు, ఆచార్య జి.రవి ,మరియు డాక్టర్ జి.రవికుమార్, పాలక మండలి సభ్యులు , ప్రిన్సిపాల్స్, డీన్స్, అధికారులు ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు అభినందించారు.

### ఆర్థిక పునరుద్ధరణపై బడ్జెట్ దృష్టి

# గీతం నిపుణుల విశ్లేషణ

సాగర్‌నగర్ : (విజయభాను న్యూస్) : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కోవిడ్ కారణంగా చతికిల పడిన దేశ ఆర్థిక వ్యవస్థను, వివిధ రంగాలను పునరుద్ధరించే దిశగా బడ్జెట్‌ను రూపొందించారని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ వాణిజ్య విద్యా నిపుణురాలు డాక్టర్ రాధా రఘురామ పాత్రుని విశ్లేషించారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రాలను ఆదుకునేందుకు ప్రత్యేక నిధితో పాటు ప్రవేటు రంగం నుంచి పెట్టుబడులు పెరిగేలా ప్రకటన చేశారని తెలిపారు. దేశంలో 5జి టెక్నాలజీకి అనుమతులు మంజూరు చేస్తు అదే సమయంలో విద్యార్థులకు చేరేలా డిజిటల్ విశ్వవిద్యాలయం ఏర్పాటు, రైతులకు డిజిటల్ సేవలు, దేశ వ్యాప్తంగా 75 జిల్లాలో డిజిటల్ బ్యాంకుల ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాలకు నేరుగా కేటాయింపులు లేనప్పటికి గిరిజన విశ్వవిద్యాలయం, కేంద్ర విశ్వవిద్యాలయాలకు నిధుల కేటాయింపు, నదుల అనుసంధానం, జాతీయ రహదారులు నిర్మాణం వంటి ప్రకటనలు పరొక్షంగా దీర్ఘకాలంలో ప్రయోజనం కలిగిస్తాయన్నారు. క్రిప్టో కరన్సీ పై 30 శాతం పన్ను విధించడం ద్వారా క్రిప్టో కరెన్సీ వినియోగంపై స్పష్టత వచ్చిందన్నారు.

# ఆస్తుల విభజనకు తీసుకున్న చర్యలేమిటి ?

### - రాజ్యసభలో ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వి.విజయసాయి రెడ్డి


న్యూఢిల్లీ(విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని షెడ్యూలు 9, 10 కింద జాబితాలో పేర్కొన్న సంస్థలు, జాబితాలో లేని సంస్థల మొత్తం ఆస్తుల విలువ 1,42,601 కోట్ల రూపాయలు. చట్టబద్ధంగా జరగాల్సిన ఈ ఆస్తుల విభజన ఇప్పటి వరకు జరగనందున దాని దుష్ప్రభావం ఆంధ్రప్రదేశ్‌పై పడింది. ఆస్తుల విభజన ప్రక్రియను వేగవంతం చేయడానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటని బుధవారం రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్‌ను ప్రశ్నించారు.

దీనికి మంత్రి జవాబిస్తూ విభజన చట్టంలోని తొమ్మిదో షెడ్యూలు కింద పేర్కొన్న సంస్థల విభజన కేంద్ర ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. 90 ఆస్తులను రెండు రాష్ట్రాల మధ్య విభజించాలని కమిటీ సిఫార్సు చేసిందని చెప్పారు. ఈ ఆస్తులలో 68 సంస్థల విభజనకు తెలంగాణ ఎలాంటి అభ్యతరం తెలపలేదు. ఆంధ్రప్రదేశ్ 68గాను కేవలం 33 సంస్థల విభజనకు మాత్రమే అంగీకరించింది. పెండింగ్‌లో ఉన్న అన్ని ఆస్తుల విభజనకు సమగ్రమైన పరిష్కారం కావాలని ఆంధ్రప్రదేశ్ కోరుతుండగా కేసుల వారీగా మాత్రమే పరిష్కరించాలని తెలంగాణ కోరుతున్నట్లు మంత్రి తెలిపారు.

విభజన చట్టంలోని పదో షెడ్యూలులో పేర్కొన్న 112 శిక్షణా సంస్థల విభజనకు సెక్షన్ 75 కింద ఎలాంటి విధివిధానాలను నిర్దేశించనందున సమస్య ఏర్పడినట్లు మంత్రి చెప్పారు. ఈ సంస్థలను జనాభా ప్రాతిపదికన విభజించాలని ఆంధ్రప్రదేశ్ కోరుతుండగా భౌగోళిక విభజన ప్రాతిపదికన చేపట్టాలని తెలంగాణ కోరుతున్నట్లు నిత్యానంద్ రాయ్ వెల్లడించారు. ఉభయ రాష్ట్రాల మధ్య పెండింగ్ సమస్యలను సామరస్యంగా పరిష్కరించడానికి వీలుగా హోం మంత్రిత్వ శాఖ పలుదఫాలుగా సూచనలను జారీ చేస్తోంది. అయితే ఉభయ రాష్ట్రాల మధ్య పరస్పర అంగీకారం, ఆమోదం కుదిరినప్పుడు మాత్రమే ఆస్తుల విభజనపై నిర్ణయం తీసుకోవడం సాధ్యపడుతుందని మంత్రి చెప్పారు.

**రెండేళ్ళలో బంగారుపాలెం-గుడిపాల హైవే**

బెంగుళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్‌వేలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 30 కిలోమీటర్ల మేర విస్తరించే రహదారిని రెండేళ్ళలోగా పూర్తి చేయాలని గడవు



పెట్టినట్లు రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ బుధవారం రాజ్యసభకు తెలిపారు. విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం చెప్పారు. భారత్‌మాల పరియోజనలో భాగమైన ఈ రహదారిని 1,138 కోట్ల వ్యయంతో నిర్మించడానికి ఆగస్టు 8, 2020న ఆమోదం తెలపగా సెప్టెంబర్ 15, 2021న కాంట్రాక్ట్‌ను జారీ చేసినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌లో అంచనాకు మించి వ్యయం అయ్యే అవకాశం కానీ, పనులు పూర్తి చేయడానికి నిర్దేశించిన కాల పరిమితి అతిక్రమించడం జరగదని చెప్పారు.

**సహకార రంగంపై కోవిడ్ ప్రభావాన్ని అంచనా వేయలేదు**

సహకార రంగంపై కోవిడ్ మహమ్మారి ప్రభావాన్ని అంచనా వేయడానికి ఎలాంటి అధ్యయనం జరపలేదని సహకార శాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. రాజ్యసభలో విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ కోవిడ్ మహమ్మారి కారణంగా అన్ని రంగాల మాదిరిగానే సహకార రంగం కూడా తీవ్ర ప్రభావం పడిందని చెప్పారు.

అయితే కోవిడ్ కారణంగా ఎదురైన సవాళ్ళను దీటుగా ఎదుర్కొనేందుకు వివిధ రంగాలకు ప్రభుత్వం ప్యాకేజీలు ప్రకటించిందని మంత్రి తెలిపారు.

# వీఎంఆర్డీఏ చైర్పర్సన్ సమీక్షా సమావేశం



విశాఖ సిటీ (విజయభాను న్యూస్): వీఎంఆర్డీఏ సమావేశ మందిరంలో జరిగిన సమీక్షా సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై బుధవారం చర్చించిన చైర్పర్సన్ అక్కరమాని విజయనిర్మల మరియు మెట్రో పాలిటన్ కమీషనర్ వెంకట రమణారెడ్డి ఈ సమావేశంలో విభాగాధిపతులు జాయింట్ కమీషనర్ రవీంద్ర, కార్యదర్శి రఘునాధరెడ్డి, చీఫ్ అర్బన్ ప్లానర్ సురేష్, ముఖ్య గణాంకా ధికారి నిర్మలమ్మ, డి.ఎఫ్.ఓ శాంతిస్వరూప్, సూపరింటెం డింగ్ ఇంజనీర్ భవానీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వార్డులలో సేంద్రీయ ఎరువు తయారిని ప్రోత్సహించండి

### - జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : సేంద్రీయ ఎరువు తయారుచేస్తున్నవారిని ప్రోత్సహించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన 3వ జోన్ 15వ వార్డు పరిధిలోని జె.ఆర్. నగర్, ఇసుకతోట, కొత్త వెంకోజీపాలెం, సింహాద్రిపురం తదితర ప్రాంతాలలో క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ట్రైనీ అసిస్టెంట్ కలక్టర్ అతిధి సింగ్, వార్డు కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య ఈ పర్యటనలో కమిషనర్ తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జె.ఆర్. నగర్ పార్కులోని సేంద్రీయ ఎరువు తయారు చేయు విధానాన్ని పరిశీలించి, ఇంటిలో కూరగాయల వ్యర్థాల నుండి సేంద్రీయ ఎరువు తయారుచేసే వారిని ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. జె.ఆర్. నగర్లో సేంద్రీయ ఎరువు తయారు చేస్తున్న వారి ఇళ్ళను పరిశీలించి వారిని అభినందించారు. వృద్ధాప్య పింఛను ఇచ్చే విధానాన్ని పరిశీలించి, పింఛను అందరికీ త్వరితగతిన పంపిణీ చేయాలని ఆదేశించారు. వార్డులో యూజర్ చార్జీలు మందకొడిగా వసూలు అవుతున్నాయని, వసూలు వేగవంతం చేయాలని శానిటరీ కార్యదర్శు లను ఆదేశించారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాలీలో పాల్గొని, స్వచ్ఛ సర్వేక్షన్-2022లో ప్రథమ ర్యాంకే లక్ష్యంగా అందరూ కృషి చేయాలని, వీధులన్నిటినీ ప్రతి రోజూ శుభ్రంగా ఉంచాలన్నారు. సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీలో పాల్గొని, దోమలు వృద్ధి చెందకుండా ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించాలని, పరిసరాలలో పరిశుభ్రత పాటించాలని నగర ప్రజలకు సూచించారు. త్రాగు నీటి సౌకర్యం, విద్యుత్, ఇతర మౌలిక వసతులు అందుతున్నదీ లేనిదీ నగర ప్రజలను అడిగి తెలుసుకున్నారు. జె.ఆర్. నగర్ పార్కులో ప్రహరి, పార్కు చుట్టూ లైటింగు ఏర్పాటు, హైవే నుండి జె.ఆర్. నగర్ వైపు రహదారి ఉన్నందున ఆ ప్రాంతంలోకి వాహనాలు

ప్రవేశించడానికి లేకుండా గేటు ఏర్పాటుచేయాలని, కొత్త వెంకోజిపాలెంలోని స్మశాన వాటికను అభివృద్ధి పరచాలని, సింహాద్రిపురంలో కళ్యాణ మండపం నిర్మించాలని, కాలువలు అన్ని శిధిలావస్థలో ఉన్నందున వాటికి మరమ్మత్తులు చేపట్టాలని కమిషనర్ కు కార్పొరేటర్ లిఖిత పూర్వకంగా తెలియపర్చగా కమిషనర్ స్పందిస్తూ వార్డులో అని సమస్యలను అంచలంచెలుగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ శివప్రసాద్, ఎఎంఒహెచ్ డాక్టర్ లక్ష్మి తులసి, కార్యనిర్వాహక ఇంజనీరు శ్రీనివాస రావు, ఎపిడి పద్మావతి, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు, సహాయక ఇంజినీరు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### - పర్యాటక శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : రాష్ట్రంలో విద్యార్థులం దరికీ నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి నూతన విద్యా విధానాన్ని ప్రవేశ పెట్టినట్లు పర్యా టక శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాల యంలో ఆయన విలేక రులతో మాట్లాడుతూ పేదలంద రికీ ఉత్తమమైన విద్యా వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని చెప్పారు. దీనిలో భాగంగానే నూతన విద్యా పాలసీని ప్రవేశపెట్ట నున్నట్లు, నాడు నేడు కార్యక్రమంతో పాఠశాలలు ఆస్పత్రులు కార్పొరేటుకు దీటుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. పేద విద్యార్థులకు ఇప్పటికే ఇబ్బంది లేకుండా అమ్మ ఒడి, విద్యావసతి విద్యా దీవెన కార్యక్రమాలను రూ 20 వేల కోట్లతో అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఉన్నత పాఠశాలలోనూ లైబ్రరీ ప్రయోగశాల మరిన్ని ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రైవేటు కార్పొరేటు పాఠశాలల కంటే మెరుగైన సౌకర్యాలు, బోధన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఉత్తమమైన ఉపాధ్యాయులు అందరికి అందుబాటులోనే ఉండాలనే దగ్గరలో ఉన్న పాఠశాలలను కలపడం జరుగుతుందన్నారు.

విజ్ఞానంతో పాటు ఉపాధికి అవసరమయ్యే విద్యకు ప్రాధాన్య త ఇస్తున్నామన్నారు.

రాష్ట్రంలో అమలు చేస్తున్న సంస్కర ణలను పక్క రాష్ట్రాలో అను సరిస్తున్నాయని, అనేక విషయాలలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా ఉందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జె. సుభద్ర, వి ఎం ఆర్ డి ఎ చైర్ పర్సన్ ఏ విజయ నిర్మల, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, ఎమ్మెల్యే జి అమరనాథ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ పి అరుణ్ బాబు, విద్యా శాఖ అడిషనల్ డైరెక్టర్ ఏ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ బాలుర వసతి గృహంలో రాత్రి మకాం

### వసతి గృహం పిల్లతో కలిసి భోజనాలు



చింతపల్లి (విజయభాను న్యూస్) : జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున బుధవారం రాత్రి చింతపల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల 2 లో రాత్రి మకాం చేశారు. విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేశారు. బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు చేసిన దింసా నృత్యాన్ని తిలకించారు. బాలుర వసతి గృహానికి వచ్చిన విద్యార్థినులు తో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఎలా చదువుతున్నారు, భోజనాలు ఎలా ఉన్నాయని ఆరా తీశారు. తాగునీటి సమస్య ఉందనిరాత్రి వాచ్ ఉమెన్ కావాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే పరిష్కారం చేయాలని ఐటీడీఏ పి.ఓ కు సూచించారు.బాలుర ఆశ్రమ పాఠశాలకు సీసీ ర్యాంప్, ప్రహారి గోడ, టివి, క్రీడా సామగ్రి మంజూరు చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. నృత్యాలు చేసిన విద్యార్థులతో ఫోటోలు తీయించుకున్నారు.వసతి గృహంలో మెనూ చార్ట్ పరిశీలించారు. విద్యార్థులకు జిల్లా కలెక్టర్, ప్రాజెక్ట్ అధికారి స్వయంగా భోజనాలు వడ్డించి విద్యార్థులతో కలిసి భోజనాలు చేశారు.

ఈకార్యక్రమంలో ఐటీడీఏ పిఓ రోణంకి గోపాలకృష్ణ, సబ్ కలెక్టర్ వి.అభిషేక్, చింతపల్లి తుషార్ డూడి, డి ఈ ఓ డా. రమేష్, గిరిజన సంక్షేమ శాఖ ఈ ఈ డి విఆర్ ఎం రాజు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ తెలుగమ్మాయి పోటీలకు ఆహ్వానం

### మార్చి 26న మెగా ఫైనల్




విశాఖ సిటీ (విజయభాను న్యూస్) : గతేడాది ఉగాది రోజున తెలుగుదనం ఉట్టిపడేలా అందర్నీ అలరించిన విశాఖ తెలుగమ్మాయి పోటీలు, ఈ ఏడాది కూడా కొనసాగించనున్నట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. విశాఖ వాసుల్ని కనువిందు కలిగించేలా ఈ సారి పోటీలు ఏర్పాటు చేయనున్నట్టు అంతర్జాతీయ ఈవెంట్ డైరెక్టర్ వీరుమామ తెలిపారు. ఉగాది నాడు మెగా ఫైనల్ జరిగేలా ఈ పోటీలు మార్చి నెల మొదటి వారంలో క్వార్టర్ ఫైనల్, రెండో వారంలో సెమీ ఫైనల్, మార్చి 26న మెగా ఫైనల్ నిర్వహించేలా సన్నాహాలు చేస్తున్నామన్నారు.

పోటీల్లో భాగంగా పెళ్లైన వారికి, పెళ్లి కాని వారికి ఇలా విడివిడిగా పోటీలుంటాయని, 18 నుంచి 42ఏళ్ల మధ్య వయసున్న మహిళలు ఈ పోటీలకు అర్హులన్నారు. ఆసక్తి ఉన్న వారంతా 9912999949 ఫోన్ నంబర్ కు పూర్తి వివరాలు, ఫొటోలు జత చేసి పంపించాలని, అందుకు తల్లిదండ్రుల అనుమతి కూడా తప్పని సరన్నారు. పట్టు చీర, లంగా వోణి, కట్టు, బొట్టు, తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేలా పోటీలుంటాయని, ప్రవేశం పూర్తి ఉచితమని వీరు మామ స్పష్టం చేశారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⭑ Phone : 2564353, Fax : 0891-2569004 ⭑ e-mail: vijayabhanudaily@gmail.com